www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 16 ఏప్రిల్ 2024 8 పేజీలు

తూర్పుగోదావరి కాకినాడ కోనసీమ

# ఉపాధిలో నిలువ నీడ కరువు

- పని ప్రదేశంలో కూలీల విలవిల
- అరకొర వసతులే దిక్కు
- 40 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు
- ప్రథమ చికిత్సా కిట్లలో మందులు నిల్
- ప్రజాశక్తి క్షేత్రస్థాయి పరిశీలనలో వ్యవసాయ కార్మికులు ఆవేదన

రౌతులపూడి మండల గుమ్మరేగులలో ఉపాధి పనులను చేస్తున్న కూలీలు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

జిల్లాలో అరకొర సౌకర్యాల నడుమ ఉపాధి హామీ పనులు సాగుతున్నాయి. ఏప్రిల్‌లోనే ఎండలు మండుతున్నాయి. ఇప్పటికే జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు పైగా నమోదవుతున్నాయి. ఇంతటి ఎండలోనూ పొట్టకూటి కోసం కూలీలు ఉపాధి పనులు నిర్వహిస్తున్నారు. నిలువనీడ లేక నానా అవస్థలు పడుతున్నారు. టెంట్లు లేక ఎండకు మాడుతున్నారు. ఇళ్ల నుంచి తెచ్చుకుంటున్న తాగునీరు అయిపోతే గొంతు తడిపే నాథుడే కరువయ్యాడు. ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులోనే ఉన్నా అందులో మందులు లేవని పలువురు వ్యవసాయ కార్మికులు చెబుతున్నారు. ఉపాధి పనులు జరుగుతున్న కొన్ని పని ప్రదేశాల్లో 'ప్రజాశక్తి' క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపింది.

జిల్లాలో 20 మండలాల పరిధిలో 385 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటిలో 2.74 లక్షల జాబ్ కార్డులు ఉన్నాయి. 4.48 లక్షల మంది కూలీలున్నారు. వీరిలో రెగ్యులర్‌గా 3.15 లక్షల మందికి మాత్రమే పనిని కల్పిస్తున్నారు. ప్రస్తుతం ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో పది రోజులుగా 35 వేల మంది మాత్రమే ఉపాధి పనులకు వస్తున్నారు. మూడేళ్ల క్రితం ఇచ్చిన టెంట్లు పూర్తిగా చిరిగిపోవడంతో ఇప్పుడు నీడ లేకుండానే పనులు చేస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి. మండుటెండలో పని చేస్తున్న తమకు కనీసంగా నీడను కూడా కల్పించట్లేదని కిర్లంపూడి మండలం ముక్కొల్లు గ్రామానికి చెందిన పలువురు కూలీలు తెలిపారు. ఈ గ్రామంలో 792 మంది ఉండగా ఈ నెల 11న 272 మంది పనులకు హాజరయ్యారు. మూడు ఆవాసాల్లో కాలువ పూడిక పనులు సాగిస్తున్నారు. ఒఆర్ఎస్ఎల్ గాని, టెంటు గాని, ఫస్ట్ ఎయిడ్ కిట్లు ఏర్పాటు చేయలేదు. ప్రభుత్వం నుంచి టెంట్లు సరఫరా లేదని, ఆరోగ్య కేంద్రాల్లో ఇచ్చిన ఒఆర్ఎస్ ప్యాకెట్లను అవసరమైన వారికి అందిస్తున్నామని ఫీల్డ్ అసిస్టెంట్ సూరిబాబు తెలిపారు.

ఇంటి వద్ద నుంచి మంచినీరు తెచ్చుకుంటున్నాం, ప్రభుత్వం ఏర్పాటు చేయడం లేదు. గతంలో మజ్జిగ పంపిణీ చేసేవారు. ఒఆర్ఎస్ ప్యాకెట్లు కూడా అందుబాటులో లేవని రౌతులపూడి 2లో..

### సేద తీరేందుకు నీడ లేదు

ఎండలు బాగా పెరిగిపోయాయి. పనులు చేసేందుకు చాలా ఇబ్బందులు పడుతున్నాం. కొంతసేపైనా ఉపశమనం పొందేందు ఏర్పాటు చేయాల్సిన టెంట్లు పంపిణీ నిలిచిపోయింది. అధికారులు పట్టించుకోవడం లేదు. తాగునీటి కోసం కూడా ఇబ్బందులు పడుతున్నాం.

**- దాడి రమణమ్మ, గుమ్మరేగుల, రౌతులపూడి మండలం**

### ఇంటి నుంచే నీరు...

పని చేయడానికి వచ్చే సమయంలో బాటిల్‌లో తాగునీటిని తెచ్చుకోవాలని గ్రూపు మేట్ చెప్పారు. ఒఆర్ఎస్ఎల్ ప్యాకెట్లు ఇవ్వడం లేదు. పనిచేసే క్రమంలో ఏదైనా గాయం అయితే మందులు కూడా అందుబాటులో లేవు అధికారులు వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలి.

**-తలారి సుబ్బారావు, ముక్కోల్లు, కిర్లంపూడి మండలం**

ప్రచారాన్ని ప్రారంభిస్తున్న సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ నాయకులు

## పురంధేశ్వరి తీరుతో
# ఎన్‌టిఆర్ ఆత్మక్షోభిస్తుంది
## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరంయ ప్రతినిధి

దేశంలో లౌకిక వాదానికి తూట్లు పొడుస్తూ, మత విద్వేషాలు రెచ్చగొడుతున్న బిజెపి విధానాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్న పురంధేశ్వరి తీరుతో ఎన్‌టిఆర్ ఆత్మక్షోభిస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. నగరంలోని ఆనం రోటరీ హాల్‌లో ఇండియా కూటమి ఆత్మీయ సమావేశం సందర్భంగా లౌకిక రాజ్యాంగ ప్రజాస్వామ్య పరిరక్షణ సభ జరిగింది. ఈ కార్యక్రామనికి సిపిఐ సిపిఎం జిల్లా కార్యదర్శులు తాటిపాక మధు, టి.అరుణ్ అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు తన జీవితాంతం లౌకిక వాదానికి, మత సామరస్యానికి, దేశ సమైక్యతకు, నిజాయితీకి కట్టుబడి ఉన్నారని గుర్తు చేశారు. ఆయన కుమార్తె తండ్రి ఆశయాలకు విరుద్ధంగా వ్యవహరించడం శోచనీయమన్నారు. ఎన్‌డిఎ కూటమికి, వైసిపికి విశ్వసనీయత లేదన్నారు. 2014 ఎన్నికలలో ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అవి నెరవేర్చలేదన్నారు. పోలవరం నిర్మాణంలో నాణ్యతా లోపాల కారణంగా భద్రత ప్రశ్నార్ధకంగా మారిందన్నారు. ఈ దుస్థితికి టిడిపి, వైసిపి బాధ్యత వహించాలన్నారు. ధాన్యం రైతులకు గిట్టుబాటు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కౌలురైతుల సమస్యలను పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. కోర్టులు, జైళ్ల నుంచి తప్పించుకునేందుకు వైసిపి, టిడిపిలు బిజెపి పల్లకీ మోస్తున్నాయన్నారు. ఇదే వారి ప్రధాన ఎజెండా అన్నారు. దేశ రాజకీయాలకు ఇండియా ఫోరం దిక్సూచి అని అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ గత హామీలను విస్మరించిన మోడీ మళ్లీ నేడు 'మోడీ గ్యారెంటీ' పేరుతో మరో మోసానికి తెరలేపారన్నారు. దేశంలో రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిస్థితులు తీవ్ర సంక్షోభంలో ఉన్నాయన్నారు. ప్రతిపక్షాలు ప్రజా వ్యతిరేక విధానాలపై మాట్లాడితే సిబిఐ, ఈడీ, 2లో..

### కార్టూ'నిజం'




# వరికోతలు ముమ్మరం

## హార్వెస్టింగ్ మిషన్లకు పెరిగిన డిమాండ్
## ఎకరాకు రూ.4500 చొప్పున వసూలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలో వరి కోతలు ముమ్మరంగా ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 1.75 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. ఆదివారం సాయంత్రానికి 35వేల ఎకరాల్లో కోతలు పూర్తయినట్లు అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. ఇతర జిల్లాల్లో అక్కడక్కడా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో రైతుల ఆందోళనను అవకాశంగా మార్చుకుని హార్వెస్టింగ్ మిషన్ల నిర్వాహకులు ఒక్కసారిగా ధరలు పెంచేశారు. గతంలో గంటకు రూ.2600 వసూలు చేసేవారు. ప్రస్తుతం రూ.3000 చొప్పున వసూలు జరుగుతోంది. ఎకరా కోతకు 1.30 గంటలు పడుతోంది అంటే అక్షరాలా రూ.600 భారం పడింది. గతలో రూ.3,900 ఖర్చుకాగా ప్రస్తుతం రూ.4500కు చేరింది. అయితే నెలాఖరు నాటికి 100 శాతం కోతలు పూర్తవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా సాగు జరిగిన 1.75 లక్షల ఎకరాలపై అక్షరాలా సుమారు రూ.10.50కోట్ల భారం పడనుందని అంచనా. గతంలో కూలీలే వరి కోతలు చేసేవారు. కాలక్రమేణా ఖర్చుతోపాటు సమయం కలిసి రావడంతో అందరూ హార్వెస్టర్ యంత్రాలపై ఆధారపడుతున్నారు. అందుకే ఏ గ్రామంలో చూసినా హార్వెస్టర్లు ఉంటున్నాయి. తమిళనాడు, తెలంగాణ ప్రాంతాలకు చెందిన హార్వెస్టర్లు కూడా సీజన్‌లో ఇక్కడికి వస్తున్నాయి. ఎకరా పంట కోయాలంటే హార్వెస్టర్‌కు 6 లీటర్ల డీజిల్ ఖర్చవుతుంది. లీటరు డీజిల్‌కు గత సీజన్‌తో పోల్చితే రూ.5 ధర పెరిగింది. గత రెండేళ్లుగా ఎరువులు, పురుగుల మందులు పెరడంతో పాటు

డీజిల్ ఖర్చులు క్రమ క్రమంగా పెరగడంతో వరి సాగుకు పెట్టుబడి ఖర్చులు ఘననీయంగా పెరిగాయి. నారు 2లో..

### ఎకరాకు రూ.4,500 ఖర్చు చేస్తున్నాం

గంటకు రూ.3వేలు ెల్లించాల్సిందేనని హార్వెస్టర్ల యజమానులు డిమాండ్ చేస్తున్నారు. ఎకరా కోతకు గంటన్నర సమయం పడుతోంది. దీంతో రూ.4,500 ఖర్చు అవుతోంది. ఐదెకరాల రైతుపై అదనంగా రూ.3వేల భారం పడుతోంది. ఇతర జిల్లాల్లో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో హార్వెస్టర్ల యజమానులు అడిగినంత చెల్లించి వరి కోతలు చేయిస్తున్నాము. ప్రభుత్వం, అధికార యంత్రాంగం దృష్టి సారించాలి.

**- ఆర్. గోపాలరావు, వరి రైతు, రాజవోలు**

### నెలాఖరు నాటికి 95 శాతం కోతలు పూర్తి

జిల్లాలో నెలాఖరు నాటికి 95శాతం కోతలుపూర్తవుతాయి. జిల్లాలో 1.75లక్షల ఎకరాల్లో రైతులు సాగు చేయగా రెండు రెవెన్యూ డివిజన్లలో 35 వేల ఎకరాల్లో అనగా 20శాతం పూర్తయింది. రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజన్‌లో 12 శాతం, కొవ్వూరు రెవెన్యూ డివిజన్‌లో 40 శాతం చొప్పున కోతలు పూర్తయ్యాయి.

**- ఎస్.మాధవరావు , వ్యవశాయ శాఖ జిల్లా అధికారి, తూర్పుగోదావరి జిల్లా**

# పిఒ, ఎపిఒల విధులు కీలకం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం :

ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వర్తించాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అన్నారు. సోమవారం స్థానిక ఆర్ట్స్ కళాశాలలో అర్బన్ నియోజకవర్గ పిఒలు, ఎపిఒల మొదటి విడత శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల సిబ్బందికి కేటాయించిన విధులను ఎన్నికల నియమావళి, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలన్నారు. ఇవిఎంలపై పూర్తిస్థాయిలో అవగాహన పొందాలన్నారు. పోలింగ్ సమయంలో విధులను జాగ్రత్తగా నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. మాక్ పోలింగ్, పోలింగ్ ప్రక్రియ నుంచి, ఎన్నికల సిబ్బంది పోలింగ్ ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. మాస్టర్ ట్రైనర్ల ద్వారా పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ నుంచి రిసీప్షన్ వరకు వివిధ దశల్లో నిర్వర్తించాల్సిన విధులు బాధ్యతలపై అవగాహన పొందాలన్నారు. శిక్షణ కార్యక్రమానికి చెందిన వీడియో క్లిప్పింగ్ కూడా అందుబాటులో ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దినేష్ కుమార్ అదనపు కమిషనర్ పి.ఎం. సత్యవేణి, అర్బన్ తహశీల్దార్ ఆంజనేయులు పిఒలు, ఎపిఒలు, పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

**రాజమహేంద్రవరం రూరల్**

సార్వత్రిక ఎన్నికలకు సమర్థవంతంగా పూర్తి చేయడంలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారుల విధులు అత్యంత కీలకమని రాజమహేంద్రవరం రూరల్ అసెంబ్లీ నియోజకవర్గం, రిటర్నింగ్ అధికారి, జెసి ఎన్.తేజ్‌భరత్ స్పష్టం చేశారు. సోమవారం కవలగొయ్య ఫ్యూచర్ కిడ్స్ స్కూల్లో అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్ల ఆధ్వర్యంలో పిఒలు, ఎపిఒలకు తొలివిడత శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి తేజ్‌భరత్ మాట్లాడారు. రూరల్ నియోజక వర్గ పరిధిలో 774 మంది ఎన్నికల సిబ్బందికి ఎన్నికల విధులపై అవగాహన కల్పించామన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిటిలు ఐ.సాయిబాబు, రూరల్ తహశీల్దార్ వైకెవిఅప్పారావు, కడియం తహశీల్దార్ బి.రమాదేవి, ప్లానింగ్ అధికారి కోటయ్య, డిప్యూటీ తహశీల్దార్లు పాల్గొన్నారు.

**గోపాలపురం :** ఎన్నికల నిర్వహణలో పిఒ, ఎపిఒలు కీలకమని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల బాలికల రెసిడెన్షియల్ స్కూల్లో పిఒ, ఎపిఒల శిక్షణను సోమవారం నిర్వహించారు. ముఖ్య అతి థిగా కలెక్టర్ మాధవీలత హాజరై మాట్లా డారు. ఎన్నికల విధుల్లో మాస్టర్ ట్రైనర్ల శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సందేహాలుంటే నివృత్తి చేసుకోవాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద మెటీరియల్ చెక్ లిస్టు ప్రకారం సరి చూసుకోవాలన్నారు. ఎన్నికల ఓటింగు పూర్తి అయిన తదుపరి రిసీప్షన్ కేంద్రాలకు ఇవిఎంలను అందించే వరకూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి కెఎల్.శివజ్యోతి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ పి.సువర్ణ, గోపాలపురం, దేవరపల్లి, నల్లజర్ల సహాయ రిటర్నింగ్ అధికారులు పిఒ, ఎపిఒలు పాల్గొన్నారు.

గోపాలపురంలో శిక్షణ కేంద్రంలో మాట్లాడుతున్న కలెక్టర్ మాధవీలత

**రాజానగరం :** పోలింగ్ కేంద్రాల్లో కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వహించాలని ఆర్‌డిఒ, రాజానగరం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎ.చైత్ర వర్షిణి అధికారులకు సూచించారు. మండలంలో తూర్పుగోనగూడెం బివిసి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో పిఒ, ఎపిఒలకు సోమవారం తొలివిడత శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడారు. ఎన్నికల్లో విధులను సక్రమంగా నిర్వహించేందుకు పిఒ, ఎపిఒలకు శిక్షణ ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారులు, ఎఎల్‌ఎంటిలు, పిఒలు, ఎపిఒలు పాల్గొన్నారు.

**కొవ్వూరు రూరల్ :** ఎన్నికల ప్రక్రియలో పోలింగ్ కేంద్రాల్లో కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, డాక్టర్ కె.మాధవీలత ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. సోమవారం కొవ్వూరు దీప్తి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో సార్వత్రిక ఎన్నికల విధులకు నియమించిన ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు అందిస్తున్న శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ మాధవీలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. పోలింగ్‌పై ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలన్నారు. పోలింగ్ స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. పోలింగ్ ముందు రోజు, పోలింగు రోజున, పోలింగు అనంతరం చేయాల్సిన పనులపై మాస్టర్ ట్రైనర్లు సమగ్ర శిక్షణ ఇచ్చారన్నారు. సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద అందించే మెటీరియల్ చెక్ లిస్టు ప్రకారం సరి చూసుకోవాలన్నారు. ఓటింగు పూర్తి అయిన తదుపరి రిసీప్షన్ కేంద్రాలకు అందచేసే వరకు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు సబ్ కలెక్టర్, నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి అశుతోష్ శ్రీవాత్సవ్ కొవ్వూరు సహాయ రిటర్నింగ్ అధికారులు, పిఒ, ఎపిఒలు పాల్గొన్నారు.

**పెద్దాపురం:** సార్వత్రిక ఎన్నికలలో నూరు శాతం పోలింగ్ సాధనపై దృష్టి సారించాలని ఆర్‌డిఒ జె.సీతారామారావు అన్నారు. సోమవారం స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో పెద్దాపురం, సామర్లకోట పట్టణ, మండలాల పరిధిలో పోలింగ్ ఏర్పాట్లపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్నింటిలో పోలింగ్ ప్రక్రియపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఓటు వేసేలా అవగాహన పెంచాలన్నారు. నియోజకవర్గ పరిధిలోని 200 పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించవలసిన బాధ్యత ఎన్నికల అధికారులపై ఉందన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడిఒ జి.ఉషారాణి, కమిషనర్లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కాలనీలో బాబు ష్యూరిటీ

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మండలంలోని చాగల్లు శివారు ఇందిరమ్మ కాలనీలో నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం బాబు ష్యూరిటీ, భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో టిడిపి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. టిడిపి సూపర్ సిక్స్ పథకాలు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. టిడిపి నాయకులు ఆళ్ల హరిబాబు, మాజీ సర్పంచ్ జొన్నకూటి వెంకాయమ్మ, నాదెళ్ల రాయుడు, మహ్మద్ అల్తాఫ్ పాల్గొన్నారు.

## అభ్యర్థి తనయుడు ప్రచారం

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని కామరాజుపేటలో జగ్గంపేట నియోజకవర్గ ఎంఎల్‌ఎ అభ్యర్థి తోట నరసింహంను గెలిపించాలని తోట శ్రీరాంజీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంజీ మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సిఎం జగన్‌కే దక్కిందన్నారు. ఈ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగన్‌ను సిఎం చేయాలన్నారు. జగ్గంపేట ఎంఎల్‌ఎగా తోట నరసింహన్ని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సుంకర వీరబాబు, తోలేటి రాంప్రసాద్, కర్రి శివారమకృష్ణ, మడికి మైనరబాబు, నరాలశెట్టి నర్సయ్య, మాజీ సర్పంచ్ జాజుల ప్రసాద్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే ప్రత్యేక హోదా

ప్రజాశక్తి - తాళ్లపూడి

దేశాన్ని మతోన్మాద శక్తుల నుంచి రక్షించడంతో పాటు, రాష్ట్రానికి ప్రత్యేక హోదా కావాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, కొవ్వూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, జిల్లా అధ్యక్షురాలు అరిగెల అరుణకుమారి అన్నారు. మండలంలోని బల్లిపాడులో సోమవారం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ప్రచారంలో అరుణకుమారితో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటా తిరిగారు. కాంగ్రెస్ ప్రకటించిన నవరత్నాలు పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఆమె వెంట పిసిసి డెలిగేట్ గెద్దం సాయిబాబా, జిల్లా ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్, తాళ్లపూడి మండల శాఖ అధ్యక్షులు సాయన సుబ్బారావు, కొవ్వూరు పట్టణ శాఖ అధ్యక్షులు గంధం బాబ్జీ, బి.రాంబాబు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మారడం ఖాయం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

రాష్ట్రంలో తప్పనిసరిగా ప్రభుత్వం మారడం, చంద్రబాబు సిఎంగా రావడం ఖాయం అని నిడదవోలు జనసేన అభ్యర్థి కందుల దుర్గేష్ అన్నారు. సోమవారం మాజీ ఎంఎల్‌ఎ బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో ఆయన చివటం, కె.సావరం గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను విజయం సాధించిన అనంతరం ఎంఎల్‌ఎగా కాకుండా ప్రజా సేవకుడిగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో కుడప రమేష్, ఎంపిటిసి సభ్యులు వేములె వెంకట సత్యనారాయణ, గన్నమని వెంకట సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## జక్కంపూడి ముమ్మర ప్రచారం

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరం మండలం పురుషోత్తపట్నం, రామచంద్రపురం, వంగలపూడి, సింగవరం, సీతానగరం గ్రామాల్లో ఎంపీ అభ్యర్థి గూడూరు శ్రీనివాస్, ఎంఎల్‌సి కావూరి శ్రీనివాస్‌లతో కలిసి ఎంఎల్‌ఎ రాజా సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ జక్కంపూడి రాజా మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ల కాలంలో సీతానగరం మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించామన్నారు. రానున్న ఎన్నికల్లో తనకు, ఎంపీ అభ్యర్థి గూడూరికి ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దాల కొండలరావు, ఎంపిపి గుర్రాల జ్యోత్స్న, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గండేపల్లిలో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి గ్రామంలో వైసిపి జగ్గంపేట నియోజకవర్గ అభ్యర్థి తోట నరసింహం సతీమణి వాణి, కోడలు శ్రీనిధి సోమవారం ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ప్రస్తుత పథకాలు కొనసాగాలంటే వైసిపి ప్రభుత్వం ద్వారానే సాధ్యమని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మద్దిపట్ల రామకృష్ణ, రుత్తల లలిత, రామకుర్తి మూర్తి, తొండపు రమణారెడ్డి, సానివీని తారకం, తాళ్లూరు మధు, నిమ్మలపూడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిలో నిలువనీడ కరువు

(మొదటి పేజీ తరువాయి)

మండలం గుమ్మరేగుల గ్రామానికి చెందిన ఉపాధి కూలీ బత్తుల పెద్ద బుల్లమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ గ్రామంలో 256 మంది పనులకు వచ్చే వారుండగా ప్రస్తుతం 130 మంది పని చేస్తున్నారు. వీరందరిదీ ఇదే ఆవేదన. సుదూర ప్రాంతం నడిచి వెళ్లి చెరువు పూడిక పనులు చేపడుతున్నామని తెలిపారు. చెట్ల నీడే దిక్కవుతుందని చెబుతున్నారు. ఒక్కో బిందెలో 5 ఒఆర్‌ఎస్ ప్యాకెట్లను కలిపి ముగ్గురు కూలీలకు తాగునీటిని అందిస్తున్నామని పిఠాపురం మండలం విరవాడ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ శివ తెలిపారు. మూడేళ్ల క్రితం ఇచ్చిన టెంట్లు చిరిగిపోగా అద్దెకు బరకాలు తీసుకొచ్చి కూలీలే ఏర్పాటు చేసుకుంటున్నట్లు తెలిపారు. తాగునీటి బాధ్యత కూలీలదే, అయితే 20 లీటర్ల గల టిన్నులను రెండు తీసుకొచ్చి పంపిణీ చేస్తున్నామని ఇదే మండలంలోని కుమారపురం గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ సింహాచలం తెలిపారు. ప్రథమ చికిత్స కిట్లు ఉన్నప్పటికీ కాటన్, కొన్ని బ్యాండేజీలు తప్ప పూర్తిస్థాయిలో మందులు ప్రభుత్వం నుంచి సరఫరాలేదని పలువురు కూలీలు వివరించారు.

### వరి కోతలు ముమ్మరం

పోయడం, నాట్లు వేయడం, మూడుసార్లు ఎరువులు, రెండుసార్లు కలుపు, జింకు, గడ్డిమందు, కూలీల ఖర్చులు కలిపి ఎకరా సాగుకు రూ.25వేల నుంచి రూ.30వేల వరకూ ఖర్చు అవుతోంది. కౌలు రైతులకు అదనంగా మరో రూ.3000 వరకూ ఖర్చు పెరుగుతోంది. ఎకరాకు సగటున 20 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. కొనుగోలు కేంద్రాల్లో క్వింటాలు రూ.2,180చొప్పున, ప్రైవేటు మిల్లుల్లో రూ.1,600 చొప్పున చెల్లిస్తున్నారు. ఆరు నెలలు కష్టపడినా స్వంత భూమి రైతులకు కూలిసైతం గిట్టుబాటు కావటంలేదు. కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారుతోంది.

## పురందేశ్వరి తీరుతో ఎన్‌టిఆర్ ఆత్మక్షోభిస్తుంది

ఐటిలను ఉసిగొల్పుతుందన్నారు. బిజెపి వ్యతిరేకించే ముఖ్యమంత్రులను సైతం జైళ్లో పెట్టిస్తుందన్నారు. ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ దేశంలో ముఖ్య మంత్రి అరెస్ట్ అయిన పరిస్థితి గతంలో ఎప్పుడూ లేదన్నారు. బిజెపిని వ్యతిరేకించడం వల్లే ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ జైలుపాలయ్యారన్నారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ మాట్లాడుతూ బిజెపిని ఓడించి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలన్నారు. బిజెపి దానితో పొత్తు పెట్టుకున్న పార్టీను ఓడించి ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలన్నారు. అనంతరం కాంగ్రెస్ ప్రచారాన్ని నాయకులు ప్రారంభించారు. ఈ సభలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు జంగా గౌతమ్, ప్రముఖ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కుండ్రపు రాంబాబు, సిపిఎం నగర కార్యదర్శి బి.పవన్, సిపిఐ నగర కార్యదర్శి వి.కొండలరావు, సిపిఎం జిల్లా నాయకులు టి.తులసి, జువ్వల రాంబాబు, బి.రాజులోవ కాంగ్రెస్ ఎంఎల్‌ఎ అభ్యర్థులు బోడ వెంకట్, బాలేపల్లి మురళీధర్, అరుణకుమారి, మార్టిన్ లూథర్ తదితరులు పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న జ్యోతుల నెహ్రూ

## తంటికొండ వెంకన్నను దర్శించుకున్న జ్యోతుల

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని తంటికొండలో వెంకటేశ్వరస్వామిని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నెహ్రూ వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో కూటమి విజయం సాధిస్తుందని, చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో శాసనసభ్యునిగా తాను విజయం సాధిస్తానన్నారు. అనంతరం నెహ్రూ తంటికొండ, తిరుమలాయపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## తోటను కలిసిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి-గోకవరం

జగ్గంపేట అసెంబ్లీ నియోజకవర్గం వైసిపి అభ్యర్థి, మాజీ మంత్రి తోట నరసింహంను సోమవారం ఆయన స్వగృహంలో సీనియర్ వైసిపి నాయకులు తుమ్మల చిన్నబ్బు, మాజీ ఉపసర్పంచ్ తుమ్మల శివాజీ, తుమ్మల సాయిబు మర్యాద పూర్వకంగా కలిశారు. వారి వెంట సొసైటీ ఛైర్మన్ దాసరి చినబాబు, వైసిపి మండల అధ్యక్షులు పోటి రాంబాబు, ఉభయగోదావరి జిల్లాల ఎస్‌సి సెల్ జోనల్ ఇన్‌ఛార్జి గుల్లా ఏడుకొండలు, సమ్మిటి నాని, అక్కింతల రాజా, షేక్ మదీనా, బొడ్డపాటి వీరచంద్రం తదితరులున్నారు.

## టిడిపిలోకి పలువురి చేరిక

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక 11వ వార్డు వీరాఘవపురంలో ఆకుల శివరామకృష్ణ తన అనుచరులతో కలిసి టిడిపిలో చేరారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు అడబాల కుమార్‌స్వామి, కార్యదర్శి బడుగు శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప పాల్గొని వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ నల్లొండ చిన్న అప్పారావు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద యాత్ర

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు గ్రామం పాతంపేటలో సోమవారం వైసిపి అసెంబ్లీ అభ్యర్థి, ఎంఎల్‌ఎ తలారి వెంకట్రావు ప్రజా ఆశీర్వాద యాత్రలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో వైసిపికి ఓటు వేసి జగన్‌ను, ఎంఎల్‌ఎగా తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు డాక్టర్ చెల్లింకల దుర్గా మల్లేశ్వరరావు సీనియర్ నాయకులు, జుట్టా ఏడుకొండలు, బి.కృష్ణ, కె.శ్రీను, పి.పుల్లారావు, ఐ.రాజు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నాయకుల ప్రచారం

ప్రజాశక్తి - యు. కొత్తపల్లి

మండలంలోని గోర్స గ్రామంలో జనసేన నాయకులు ఇంటింటి ప్రచారాన్ని సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ పిఠాపురం నియోజవర్గ అభ్యర్థి పవన్ కళ్యాణ్, కాకినాడ పార్లమెంటు జనసేన పార్టీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌లను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గంధం అన్నవరం, తెలగంశెట్టి వెంకటేశ్వరరావు, మత్స అప్పాజీ, మురారిశెట్టి సునీల్, నాగేంద్ర, రొంగల వీరబాబు, సాన నాగు, చిన్నబాబు పాల్గొన్నారు.

# క్రైం వార్తలు

## పలు హోటల్స్‌పై విజిలెన్స్ దాడులు

ప్రజాశక్తి - పిఠాపురం

గృహ వినియోగ సిలిండర్ల వినియోగిస్తున్నట్లు వచ్చిన ఫిర్యాదులపై రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు పలు హోటల్స్‌పై దాడులు చేశారు. పట్టణంలోని స్వవార్డ్ పేటలో హరివిల్లు ఫుడ్స్‌పైనా, శ్రీశ్రీ బిరియానీ పాయింట్‌పై దాడులు నిర్వహించి 5 గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత హోటల్స్ యజమానులు ఆర్.శేషుకుమార్, పి.శ్రీనివాస్‌లపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారి సుబ్బారెడ్డి మాట్లాడుతూ వ్యాపార కార్యకలాపాలకు గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడుల్లో విజిలెన్స్ అధికారి జగన్నాధరెడ్డి, లక్ష్మీనారాయణ, సిఎస్‌డిటి ఇస్మాయిల్, జీవానందం, లోవరాజు పాల్గొన్నారు.

## గుర్తు తెలిని వాహనం ఢీకొని మహిళ మృతి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

మండలంలోని ఎర్రవరం జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టి మహిళ మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. ఈ మేరకు స్థానికులు, మతురాలి బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంకు చెందిన ఎలుబోలు లోవదుర్గ(28) ఇటీవల బంధువులు వివాహం నిమిత్తం తల్లి గ్రామం ఏలేశ్వరం వచ్చింది. ఈ నేపథ్యంలో సోమవారం ఏలేశ్వరం నుంచి వాడపల్లి ఆటోలో వెళుతుండగా ఎర్రవరం జాతీయ రహదారిపైకి వచ్చేసరికి వాంతు రావడంతో ఆటో నుంచి తల బయటికి పెట్టింది. అటుగా వెళు తున్న గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో మొహానికి తీవ్రమైన గాయం అయ్యింది. ఆటోలో ప్రయాణిస్తున్న తదితర ప్రయాణికులు ప్రత్తిపాడు ఆస్పత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్లు తెలిపారు.

## పోక్సో కేసు నమోదు

ప్రజాశక్తి - సీతానగరం రూరల్

నాగంపల్లిలో బాలికపై అత్యాచార ప్రయత్నానికి పాల్పడిన వ్యక్తిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. బాలిక తల్లిదండ్రులు ఉదయం కూలి పనికి వెళ్లి సాయంత్రం వరకు ఇంటికి రాకపోవడం గమనించిన వరుసకు మేనమామ కొయ్య అరవాలు బాలిక నిద్రిస్తున్న సమయంలో ఆమెపై అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. ఇంటి పక్కనే నివసిస్తున్న మహిళ కేకలు వేయడంతో నిందుతుడు కొండ వైపు పారిపోయాడని బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

# అనాథాశ్రమంలో బ్రెడ్, పళ్లు పంపిణీ

ప్రజాశక్తి -మామిడికుదురు

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా సోమవారం మొగలికుదురు అనాథాశ్రమంలో ఎపిఎస్‌సిడబ్ల్యు మామిడికుదురు మండల శాఖ ఆధ్వర్యంలో వృద్ధులు, పిల్లలకు బ్రెడ్, పళ్లు పంపిణీ చేశారు. భూపతి మనోహర రాజు, కారుపల్లి కళ్యాణ్ బాబు, పెయ్యల వీరభద్రరావు, బత్తుల రమేష్ బాబు, సాధానాల సత్యనారాయణ, గిడ్డి సుబ్బరాజు, మంగం రామకృష్ణ, చొప్పల రమేష్ బాబు, గడ్డం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో బ్రెడ్, పళ్లు పంపిణీ చేస్తున్న సభ్యులు

# వైసిపిలోకి మాజీ సర్పంచ్ చిట్టిబాబు

ప్రజాశక్తి-మండపేట

టిడిపి సీనియర్ నాయకుడు, జెడ్.మేడపాడు మాజీ సర్పంచ్ కొచ్చర్లకోట నరసింహారావు (చిట్టిబాబు) సోమవారం ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు సమక్షంలో వైసిపిలో చేరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, తోట త్రిమూర్తులు చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితుడై పార్టీలో చేరినట్లు చిట్టిబాబు తెలిపారు. చిట్టిబాబుకు పార్టీ కండువా వేసి త్రిమూర్తులు ఆయనకు ఆహ్వానం పలికారు. జెడ్.మేడపాడుతో పాటు నియోజకవర్గంలో తనకున్న పూర్వపు పరిచయాలతో వైసిపి విజయానికి తన వంతు శక్తుల కృషి చేస్తానని చిట్టిబాబు అన్నారు.

## ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన

ప్రజాశక్తి - ఆలమూరు

మూలస్థానంలో నూతనంగా నిర్మించిన పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపనలో ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి సోమవారం కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అర్చకులు అందించిన తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గ్రామస్తుల విరాళాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన సభ్యులను ఆయన అభినందించారు. తోట కొండయ్య, తోట శ్రీను, తోట సతీష్, నాగిరెడ్డి గంగారావు, శ్రీను, పెమ్మనబోయిన సోమరాజు పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నికలైన కమిటీ

# అంబేద్కర్ కలలను సాకారం చేయాలి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కలలు గన్న ప్రబుద్ధ భారత్‌ను సాకారం చేయడంలో నిబద్ధత కలిగిన బౌద్ధ ఉపాసకులు సమిష్టిగా కృషి చేయాలని బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జాతీయ నాయకులు ఎస్ఎస్ఆర్.భూపతి అన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక అంబేద్కర్ కన్వెన్షన్ హాల్లో బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా సర్వ సభ్య సమావేశం బిఎస్ఐ రాష్ట్ర నాయకులు మట్టా వెంకట్రావు అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. జరిగినది. తొలుత గౌతమ బుద్ధుడు, అంబేద్కర్ చిత్రపటాలకు పుష్పాలు అర్పించి, పంచశీల పఠించారు. అనంతరం భూపతి మాట్లాడుతూ భారత్‌లో పుట్టి ప్రపంచ దేశాల్లో ప్రాచుర్యం పొందిన ప్రబుద్ధ భారత్ సాకారం చేయడంలో బౌద్ధ ఉపాసకులు, అనుయాయులు, అంబేద్కరీయులు ముఖ్య భూమిక పోషించాలని సూచించారు. బిఎస్ఐ జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఏర్పడిన ఖాళీలను భర్తీ చేయడానికి ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షునిగా పెనుమాల సుధీర్, ఉపాధ్యక్షునిగా మట్టా వెంకట రమణ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా యలమంచిలి సురేష్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాసకులు చికురుమిల్లి చిరంజీవి, బిఎస్ఐ జిల్లా జనరల్ సెక్రెటరీ కాశి వెంకట రమణ, ఉపాధ్యక్షుడు జెవివి సత్యనారాయణ, ఉపాసిక పెనుమాల చిట్టిబాబు, దడాల రామకృష్ణ, కెవివి సత్యనారాయణ, బుడితి రాజేంద్ర ప్రసాద్, పులపకూర గాంగేయుడు, మాగాపు ఈశ్వరరావు, గిడ్ల రమేష్, కొమ్మబత్తుల రఘు, నందిక ధనరాజు, కలకత్తా రమణ పాల్గొన్నారు.



టిడిపిలో చేరిన నాయకులు

## టిడిపిలో పలువురి చేరిక

ఐ.పోలవరం : మురమళ్ళ టిడిపి క్యాంపు కార్యాలయంలో తాళ్లరేవు మండలం గాడిమొగకు చెందిన 70 మంది సోమవారం టిడిపి ముమ్మిడివరం నియోజకవర్గ అభ్యర్థి దాట్ల సుబ్బరాజు సమక్షంలో పార్టీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన అగ్నికుల క్షత్రియ పెద్దలు మాట్లాడారు.

### సవరణ

15.4.2024న ప్రజాశక్తి జిల్లా టాబ్లాయిడ్ 8వ పేజీ స్థానంలో సాంకేతిక కారణాల వల్ల 12వ తేదీ పేజీ ప్రచురితమైంది. పాఠకులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాం
– ఎడిటర్


**మహారాజశ్రీ ప్రిన్సిపల్ ఏజెంట్ టు గవర్నమెంట్ (జిల్లా కలెక్టర్) కోర్టు, కొత్తగూడెం**

**H.M.O.P.No. 46/2023**

బిట్వీన్:
దొమ్మేటి వెంకటరమణ .. .. వాది
V/s
దొమ్మేటి దుర్గాదేవి . . . ప్రతివాది

ప్రతివాది చిరునామా:
దొమ్మేటి దుర్గాదేవి, భర్త వెంకటరమణ
31 సంఃలు, వృతి : గృహిణి,
నివాసం : ఇంటినెం. ఎదరసింహశివారు
రల్లగండ విలేజ్ రాజుగారితోట,
రావులపాలెం మండలం,
తూర్పుగోదావరి జిల్లా.

పైన పేర్కొన్న వాది మీపై కాపురానికి రమ్మని పైన తెలిపిన కోర్టులో దావా వేసియున్నారు. అట్టి దావాలో పలుసార్లు కోర్టు నుండి దావా నమన్లు పంపించినను అట్టి నమన్లు తీసుకొనకుండా మీరు ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. సదరు కేసు మీ హాజరు కొరకై తేది: 20-04-2024వ ఉదయం గం 10-30 ని॥లకు హాజరు కావలెను. సదరు కేసులో మీరు కానీ మీ తరుపున లాయర్‌గాని హాజరు కానీ యెడల కోర్టు వారు సదరు తీర్పు పరోక్షంగా తీర్మానించబడును.

కోర్టు వారి అనుమతితో
బి.చిరంజీవిరావు
పిట్టల రామారావు
కొత్తగూడెం న్యాయవాదులు,
15-4-2024 కొత్తగూడెం

**ప్రకటన**

**మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టు : కాకినాడ**

H.M.O.P. No. 570/2023

Between :
కోనాల (సత్తి) సింధు ...పిటీషనరు
మరియు
కోనాల సంతోష్ కుమార్ రెడ్డి ...రెస్పాండెంటు

పై నెంబరు కేసులో గౌరవ శ్రీ కోర్టువారు రెస్పాండెంటుకి ఎన్నిసార్లు శ్రీ కోర్టువారి ద్వారా నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. సదరు రెస్పాండెంట్ కోనాల సంతోష్ కుమార్ రెడ్డి కోర్టుకు హాజరు నిమిత్తము **ది. 23-04-2024 తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** పై నెంబరు కోర్టుకు మీరు గానీ, మీ తరువు న్యాయవాది గారి ద్వారా గానీ హాజరు అయి ఆక్షేపణలు తెలియచేసుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా తెలియచేయడమైనది.

(పై శ్రీ కోర్టువారి ఉత్తర్వులమేరకు)
**D. అశోక్ కుమార్,** M.A., M.A., L.L.B.
పిటీషనరు తరపు న్యాయవాది
శ్రీనివాస నగర్, కాకినాడ, కాకినాడ జిల్లా.
సెల్: 98483 18234

**మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం**

**I.P. No. 12/2024**

*Between:*
Immandi Ravi Kumar, S/o. Apparao, HIndu, aged about 35 years, Coolie, Door No. 1-269, Devangula Street, Katheru, Sriram Nagar, Rajahmundry (Urban), East Godavari District. ***...Petitioner***
AND
1. Muppanameni Durga Sairam, S/o. Srinivasu, Hindu, Business, Dhana Chaitanya layout, Hukkampeta, Rajahmundry (Urban), East Godavari District.
2. Matta Srinu, S/o. Ganiraju, Hindu, aged about 52 years, Business, Door No. 104-1-224, Hukkampeta, Rajahmundry (Rural), Ramalayam Opposite, East Godavari District.
3. Pulaparthi Satya Deva, S/o. Nageswara Rao, Hindu, aged about 34 years, Business, Poleramma Temple backside, Morampudi, Rajahmundry.
4. The Official Receiver, East Godavari District. ***...Respondents***

పై గ్రంథములో పిటీషనర్లు/ డెటార్లు తనకు గల అప్పులు చెల్లించు శక్తి లేదని ఇన్సాల్వెంటుగా/ దివాళాదారుగా డిక్లేరు చేయమని కోరుచూ పై పిటీషను దాఖలు చేసియున్నారు. కావున పైన తెలిపిన రెస్పాండెంటుకు గాని, ఎవరికైనా పై గ్రంథములో ఏమైనా అభ్యంతరములు ఉన్న ఎడల ది. 30-4-2024వ తేదీన పై కోర్టు వారి ఎదుట స్వయగా గాని, ప్లీడరు గారి ద్వారా మనవి చేసుకోవలెను. కావున ఎల్లరకు తెలియపర్చడమైనది.

**డి.శ్రీనివాసరావు,** అడ్వకేట్
రాజమండ్రి, సెల్:9989021920

**మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) తణుకు వారి కోర్టులో**

**ఓ.యస్. నెం. 421/2017**

బిట్వీన్:
కొమ్మిశెట్టి శ్రీనివాసరావు, వగైరా -వాదులు
(కానూరు గ్రామస్తుల తరుపున రిప్రజెంటేటివ్ హోదాలో)
మరియు
గ్రామపంచాయితీ, కానూరు వగైరా -ప్రతివాదులు

**వాది తరపున దాఖలు చేసిన జనరల్ నోటీసు**

గ్రామపంచాయితీ, కానూరు వారు రి.స. నెం. 230 లో జరిపిన చెరువు త్రవ్వకం, మట్టి అమ్మకం వగైరా చర్యలు చట్టవ్యతిరేకమని డిక్లరేషన్, అందుకు ఖర్చులు, అక్కౌంట్ తెలుపవలసినదిగా డిక్రీ ఇవ్వమని కానూరు గ్రామస్తుల తరుపున రిప్రజెంటేటివ్ హోదాలో వాదులు దావా దాఖలు చేయగా, శ్రీ కోర్టు వారు యావన్మంది ప్రజానీకానికి జనరల్ నోటీసు ఆర్డరు చేసినారు. కావున పై దావా నందు ఎవ్వరికైనా ఎట్టి వాదనలు, అభ్యంతరములున్ననూ **ది. 19-04-2024 ఉదయం 10.30 గం॥లకు** పై కోర్టు ఎదుట హాజరు అయి తెలియజేసుకొనవచ్చును, లేని ఎడల పరోక్షంలో దావా తీర్మానం జరుగునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

**శ్రీ అయినంపూడి కామేశ్వరరావు**
**శ్రీ అయినంపూడి శ్రీదేవి కృష్ణవేణి**
తణుకు
ది. -04-2024 అడ్వకేట్స్, తణుకు, ప॥గో॥జిల్లా

**మహారాజశ్రీ తణుకు 2వ అదనపు జూనియర్ 1వ మెజిస్ట్రేట్ జడ్జి కోర్టు, తణుకు**

**E.P. No. 103 of 2022** in
**O.S. No. 63 of 2021**

*Between:*
కర్రి సత్యనారాయణరెడ్డి ***...Petitioner (DHR)***
AND
పెద్దిరెడ్డి దేవేంద్రరావు ***...Respondent (JDR)***

**పిటీషనర్/ వాది డి.హెచ్.ఆర్. దాఖలు చేసిన ప్రకటన**

పై నెంబర్ గ్రంథంలో పిటిషనర్/ వాది డి.హెచ్.ఆర్. మిమ్మలను ఈ.పి.లో జేడిఆర్/ ప్రతివాది పిటిషన్ దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు మీకు నోటీసు ఆర్డర్ వేయగా, మీరు కావాలని నోటీసు అందుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు నోటీసు అమలు నిమిత్తం పేపరు ప్రకటన ద్వారా నోటీసు ఆర్డర్ వేసినారు. కావున **ది. 19-04-2024వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ముందు మీరు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరు అయి మీకు ఏమైనా ఆక్షేపణలను ఉన్న తెలియచేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున పై కోర్టు వారు తీర్మానం చేయుదురని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

**ఐనంపూడి కామేశ్వరరావు**
**ఐనంపూడి శ్రీదేవి కృష్ణవేణి**
తణుకు
ది.07-04-2024 అడ్వకేట్స్, తణుకు

**మహారాజశ్రీ 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మరియు 2వ అదనపు 1వ తరగతి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్, తణుకు వారి కోర్టులో**

**ఓ.యస్. నెం. 510/2023**

బిట్వీన్:
మేడిశెట్టి పైడియ్య -వాది
మరియు
పీతాని అనంత నాగరాజు అనే పి.ఎ.నాగరాజు, తండ్రి: రంగారావు, డోర్ నెం. 5-172, మారుతీనగర్ రోడ్, రాజులతోట, కె.సావరం రోడ్, పాలంగి - 534216. ఉండ్రాజవరం మండలం, తూ॥గో॥జిల్లా, తణుకు 4వ అదనపు జిల్లా జడ్జి కోర్టు పరిధి. -ప్రతివాది

**వాది తరపున దాఖలు చేసిన ప్రకటన**

పై నెంబరు దావా, వాది మీ నుంచి రూ. 8,33,498/-లు వసూలు నిమిత్తం దాఖలు చేయగా మీరు దావా సమన్లు అందుకొననందున, శ్రీ కోర్టు వారు మీకు పేపరు ప్రకటన ద్వారా దావా సమన్లు జారీ ఆర్డరు చేసినారు. కావున మీరు **ది. 22-05-2024 ఉదయం 10.30 గం॥లకు** పై కోర్టు ఎదుట హాజరు అవ్వని ఎడల మీ పరోక్షము నందు దావా తీర్మానం జరుగునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

**శ్రీ గోటేటి భాస్కరమూర్తి**
**శ్రీ గోటేటి సత్య వెంకట వరప్రసాద్**
తణుకు అడ్వకేట్స్, తణుకు, ప॥గో॥జిల్లా
ది. -04-2024 సెల్: 9333444355

# ఎన్నికల కాలం.. ఓటర్లకు గాలం..

## యువతకు ప్రలోభాల ఎర విభిన్న వ్యూహాల్లో అభ్యర్థులు

**ప్రజాశక్తి- రాజోలు, రామచంద్రపురం**

మునుపటి ఎన్నికల మాదిరిగా ఇప్పుడు కార్యకర్తలు, అభిమానులు.. నేతల వెంట వచ్చే పరిస్థితి లేదు. పోలింగ్‌కు కొద్ది రోజుల ముందే ప్రధాన పండుగలు, పర్వదినాలు, వ్యవసాయ సీజన్లు రావడంతో అన్నివర్గాల వారూ ఎవరి పనుల్లో వారు నిమగ్నమవుతున్నారు. దీంతో అభ్యర్థులు, నాయకులు తమ వెంట అనుచరులతో పాటు ఉత్సాహవంతులైన యువతను వెంట బెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. గతంలో మాదిరిగా గ్రామాలు, పట్టణాల్లోని యువకులు స్వచ్ఛందంగా పార్టీల కార్యక్రమాల్లో ఉత్సాహంగా కనిపించడం లేదు. ఈ లోటును భర్తీ చేసుకునేందుకు, యువత సైతం తమ వెంటే ఉందని ప్రత్యర్థులకు చాటాలనే ప్రయత్నంలో కొందరు విద్యార్థులకు గాలం వేస్తున్నారు. కొద్ది రోజులుగా డిగ్రీ, బి.టెక్, తత్సమాన కోర్సులు అభ్యసిస్తున్న వారు, ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్న నిరుద్యోగులను ప్రచారాలకు తీసుకెళ్లే ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. 'ఈ నాలుగు రోజులు ప్రచారం జరిగే వరకు మీ అబ్బాయిని తీసుకెళ్తాం. పెట్రోలు, భోజనం ఖర్చులతో పాటు రోజుకు కొంత మొత్తం ఇప్పిస్తాం. ఆ డబ్బులు చదువుకైనా ఉపయోగపడతాయి. మందు, విందులు వంటివి ఎట్టి పరిస్థితుల్లో ఉండవు' అని స్థానిక నాయకులు యువత తల్లిదండ్రులకు నచ్చచెబుతున్నారు. వారి పిల్లలను పార్టీ కార్యక్రమాలకు తమ వెంట తీసుకెళ్తున్నారు.

**చేతి ఖర్చుల కోసం...!**

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ప్రధాన పార్టీల అభ్యర్థులు బైకు ర్యాలీలు, ప్రదర్శనలు, సమావేశాలు నిర్వహిస్తే నాయకులు తగిన సంఖ్యలో తమ ర్యాలీలు, ప్రచారాలకు తీసుకెళుతున్నారు. గంట నుంచి రెండు గంటల్లో ఏ కార్యక్రమాలకైతే పెట్రోలుకు రూ.100, చేతి ఖర్చులకు రూ.200 వరకు ఇస్తున్నారు. ఒకవేళ రోజంతా వెళ్లాల్సి వస్తే పెట్రోలు ధర రెట్టింపు చెల్లించడంతో రూ.300 వరకు నగదు ఇస్తున్నారు. మధ్యాహ్నం వేళ రూ.200 వరకు ఖర్చుచేసి భోజనం లేదా బిర్యానీ పెట్టిస్తున్నారు.



**పగలు ప్రచారం.. రాత్రి వ్యూహం..**

అభ్యర్థుల్లో కొందరు సాయంత్రం వరకు కార్యకర్తలతో వార్డులు, గ్రామాల్లో పార్టీ జెండాలతో ప్రచారం చేయిస్తూ రాత్రి వేళ తమ వ్యూహం అమలు చేస్తున్నారు. ఇప్పటికే పలు పార్టీల ముఖ్య నేతలు, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులను తమ వైపునకు తిప్పుకున్నారు. కుల సంఘాలు, ఉద్యోగులు, వివిధ వర్గాలతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి మద్దతు కోరుతున్నారు. విజయమే లక్ష్యంగా అభ్యర్థులు అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు కంటిపై కునుకు లేకుండా మంతనాలు జరుపుతున్నారు. వ్యవహారం బయటకు పొక్కకుండా ఉండేందుకు ఆయా నియోజకవర్గాల్లో కాక బయట తోటలు, వేర్వేరు ప్రాంతాల్లో సమావేశాలు సైతం నిర్వహిస్తున్నారు.

**మండుటెండ లోను ప్రచారాలు**

**రామచంద్రపురం** సార్వత్రిక ఎన్నికల సమీపిస్తుండటంతో సోమవారం నుండి ఒక్కసారిగా ఎన్నికల వేడి పెరిగింది. దీంతో వైసిపి తెలుగుదేశం పార్టీలు హోరాహోరీ ప్రచారాలు నిర్వహిస్తున్నాయి. మధ్యాహ్నం సమయంలో విపరీతమైన ఎండలను సైతం లెక్కచేయక నాయకులు ప్రచారం చేస్తున్నారు. దీంతో నాయకులు వెంట కార్యకర్తలు ఆయా పార్టీల అభిమానులు వేసవికాలం ఎండలను లెక్కచేయక తిరుగుతున్నారు.

వైసిపి అభ్యర్థి పిల్లి సూర్య ప్రకాష్ సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వేగాయమ్మపేటలో ప్రచారం నిర్వహించారు. తెలుగు దేశం పార్టీ అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ ద్రాక్షారామ మెయిన్ రోడ్ లో, బియ్యంపేటలోను సోమవారం పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల నుండి రెండు గంటల వరకు ఎండ తీవ్రతను నాయకులు ప్రచారం కొనసాగించారు. ఎన్నికల వేడి ఊపందుకోవడంతో పార్టీ నాయకులు కార్యకర్తలు ఎండలను సైతం లెక్కచేయకుండా చల్లగా ఉన్నట్లుగా ప్రసారాలు కొనసాగిస్తూ ముందుకు దూసుకుపోతున్నారు.

**అంతుచిక్కని ఓటరు నాడి**

ఎన్నికలు సమీపిస్తుండటంతో ఆయా పార్టీల నాయకులు ఓటర్ల కోసం రాత్రీ పగలూ తేడా లేకుండా గ్రామాల్లో పర్యటిస్తున్నారు. ఓటర్లను పలకరిస్తూ తమ పార్టీకి మద్దతు ఇచ్చిన వారికి పార్టీ కండువాలు కప్పుతూ ముందుకు సాగుతున్నారు. ఇదే నేపథ్యంలో గ్రామాల్లోని ఓటర్లు అంతా ఏ నాయకులు వచ్చినా కాదనకుండా నాయకులతో చిరునవ్వుతో పలకరిస్తూ వారు వేసే పార్టీ కండువాలు కప్పుకుంటున్నారు. విచిత్రం ఏమిటంటే గ్రామాల్లో ఏ నాయకుడు వచ్చినా ఏ పార్టీ వారైనా ఓటరు వారిని సాదరంగా ఆహ్వానిస్తూ కాదనకుండా ఆ పార్టీ కండువాలు కప్పు కుంటున్నారు. దీంతో గ్రామాల్లోని ఓటర్లు ఎవరు వైపు మొగ్గు చూపుతున్నారనేది అంతుచిక్కని ప్రశ్నగా ఉంది. నాయకుల ముఖస్తుతి కోసం వారి ముందు వినయంగా మీకే మా ఓట్లంటూ ప్రకటించినప్పటికీ ఆ తర్వాత వచ్చిన నాయకులు కూడా అదే విధంగా వ్యవహరిస్తున్నారు. అయితే ఓటర్లు ఎవరి వైపు మొగ్గు చూపుతున్నారనేది అంతు చక్కని ప్రశ్నగా తయారైంది. దీంతో గ్రామాల్లో పర్యటిస్తున్న నాయకులకు అయోమయంగా ఉంది. మరోవైపు గ్రామాల్లో పర్యటించినప్పుడు నాయకులు ఆ గ్రామాల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని తాము అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామంటూ హామీ ఇస్తున్నారు. అయినప్పటికీ ఓటర్లు అంతా అందరితోనూ ముచ్చటించటం మీకే మా మద్దతు అంటూ చెప్పడంతో అసలు వారు ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారనేది అంచనా వేయలేకపోతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ పార్టీల్లో వేడి వాతావరణం నెలకొవడమే కాక పార్టీ శిబిరాల వద్ద జన సందోహం పెరుగుతోంది.

## రోడ్డుపై వ్యాన్ దగ్ధం

### రూ.10 లక్షల నష్టం

**ప్రజాశక్తి-మండపేట**

ద్వారపూడి నుంచి మండపేట వెళ్లే ప్రధాన రహదారిలో మండలంలోని ఇప్పనపాడు వద్ద నడిరోడ్డుపై వ్యాన్ దగ్ధమై తీవ్ర నష్టం సంభవించిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు, అగ్నిమాపక అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ద్వారపూడి నుండి ఇప్పనపాడులో ఉన్న ఏరోఫ్లెక్స్ పరుపుల గొడౌన్ వద్దకు మెటీరియల్ తీసుకుని వస్తుండగా రోడ్డు చెంత ఉన్న విద్యుత్ వైర్లు తగలడంతో నిప్పు వ్యాన్‌కు నిప్పంటుకుంది. దీన్ని గమనించిన అక్కడ కార్మికులు వ్యాన్ డ్రైవర్‌కు చెప్పడంతో హుటాహుటిన ప్రక్కన గల ఖాళీ స్థలంలోకి తీసుకు వెళ్లే ప్రయత్నం చేశాడు. అప్పటికే మంటలు వేగంగా చెలరేగడంతో రోడ్డుపైనే వ్యాన్ నిలిపేసారని తెలిపారు. సంఘటన స్థలానికి మండపేట, అనపర్తి అగ్నిమాపక సిబ్బంది చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.10 లక్షల ఆస్తినష్టం ఉంటుందని వారు తెలిపారు.

## ఒలుపు దింపు కార్మికులను ఆదుకోవాలి

**ప్రజాశక్తి-అమలాపురం**

కొబ్బరి ఒలుపు దింపు ఇతర అనుబంధ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక ఎంప్లాయీస్ హోమ్ వద్ద సోమవారం జిల్లా ప్రథమ మహాసభ నేదునూరు లోవరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకు సిఐటియు జిల్లా కార్యదర్శి గుదే దుర్గాప్రసాద్ ప్రతినిధిగా హాజరై కొబ్బరి ఒలుపు కార్మికుల సమస్యలపై చర్చించారు. జిల్లాలో 30 వేల మంది కార్మికులు కొబ్బరి వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, రాష్ట్రవ్యాప్తంగా కొబ్బరి కార్మికులు రెండు లక్షల వరకు ఉంటారని తెలిపారు. వీరికి ఎటువంటి సంక్షేమ పథకాలూ అమలు కావడం లేదని చెప్పారు. ప్రమాదంతో కూడుకున్న పని చేస్తు జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చెందారు. కొబ్బరి వృత్తిపై ఆధార పడిన కార్మికులకు 50 ఏళ్లకే పెన్షన్ కల్పించాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, శాసన మండలి ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షునిగా సిఐటియు జిల్లా కార్యదర్శి గుదే దుర్గా ప్రసాద్, జిల్లా అధ్యక్షునిగా నేదునూరు లోవరాజు, ప్రధాన కార్యదర్శి బొక్కా వణువులు, కోశాధికారిగా పాతాళ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు దాకారపు సత్య ప్రకాష్, నల్లా దైవాల స్వామి, కెవివి.సత్యనారాయణ, గుత్తాల రమణ, సహాయ కార్యదర్శులు మాదే శీను బాబు, కొండేటి లక్ష్మణరావు, కొడమంచిలి శ్రీనివాసరావు, నామాడి సత్యనారాయణ ఎన్నిక అయ్యారు. ఈ కార్యక్రమంలో పాలమూరు శ్రీనివాసరావు, గుత్తుల సుబ్రహ్మణ్యం, దొంగ బాబ్జి, ఆకుల రాంబాబు, యేడిద వెంకట నాయుడు, వనసర్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ సభ్యులు

సాయం అందిస్తున్న సర్పంచ్ సభ్యులు

## అగ్ని ప్రమాద బాధితులకు సాయం

**ప్రజాశక్తి- అమలాపురం**

అల్లవరం మండలం గూడాలలో జరిగిన అగ్ని ప్రమాదంలో బాధితులు ఆకుల వెంకట్రావు, ఆకుల సత్యనారాయణ, ఆకుల మంగతాయారు కుటుంబాలకు వైసిపి సీనియర్ నాయకుడు, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు సోమవారం సాయం అందించారు. బాధిత కుటుంబాలకు వంట సామాగ్రి, నిత్యావసర వస్తువులు, దుస్తులను సర్పంచ్ దాకారపు చిరంజీవి ద్వారా అందజేశారు. సాయం అందించిన రమణారావుకు ఈ సందర్భంగా బాధిత కుటుంబాలు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దోనిపాటి ఆదిలక్ష్మి, పౌలు, ప్రసాద్, ములపర్తి రామకృష్ణ, పొలమూరి రమేష్ కుమార్, దాసరి కుమార స్వామి, ఫౌండేషన్ సభ్యులు గంటా లక్ష్మీ ప్రసాద్, నేరేడుమిల్లి శ్రీను, కుంచే అర్జున్, పరమట రాజేష్, బల్లా చినరాజా, దోనిపాటి రాంబాబు, పోలినాటి భీమేష్ పాల్గొన్నారు.

## అన్నదాన ట్రస్ట్‌కు రూ.10 వేల విరాళం

**ప్రజాశక్తి -మామిడికుదురు**

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు సఖినేటిపల్లి మండలం అప్పనరాముని లంక వాస్తవ్యులు కట్టా లక్ష్మీకాంతం జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు రూ.10 వేల విరాళం అందించారు. గుబ్బల శ్రీరామమూర్తి, సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, రామకృష్ణ, సూర్యనారాయణ, చెల్లుబోయిన శశిరేఖ, సీత, మామిడిశెట్టి కష్ణ వెంకట రమణ, గుబ్బల శ్రీనుమణి ఈ విరాళం ఇచ్చారని ఆలయ సహాయకమిషనర్ గ్రంధి మాధవి తెలిపారు. ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది వారికి స్వామివారి చిత్రపటం, ప్రసాద అందజేశారు.

దాతకు స్వామి చిత్రపటం అందిసున్న సిబ్బంది

# మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలంటూ ధర్నా

కార్మిక శాఖ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న తాపీ పనివారల సంఘం నాయకులు, కార్యకర్తలు

ప్రజాశక్తి - పెద్దాపురం

విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన భవన నిర్మాణ కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలంటూ కార్మిక శాఖ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామంలో భవన నిర్మాణ పని చేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై కునిశెట్టి వీర నాగేశ్వరరావు మృతి చెందాడు. ఈ నేపథ్యంలోనే సోమవారం స్థానిక రామారావుపేటలోని కార్మిక శాఖ అధికారి కార్యాలయం వద్ద పట్టణ తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గదులు సూరరాజు ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ కట్టమూరు గ్రామంలో మార్చి 23వ తేదీన భవన నిర్మాణ పనిలో ఉండగా వీర నాగేశ్వ రరావు విద్యుత్ షాక్‌కు గురై మరణించడన్నారు. కనీస మానవతా దృష్టితో కూడా ఇప్పటివరకూ కార్మికుని కుటుంబానికి ఇంటి యజమాని ఏ విధమైన ఆర్థిక సహకారం అందించకపోవడం అన్యాయమన్నారు. లేబర్ యాక్ట్ ప్రకారం పని ప్రదేశాల్లో కార్మికుల మరణాలు సంభవించినా, గాయాలకు గురైనా ఇన్సూరెన్స్ సౌకర్యం చేయించాలన్నారు. ఇంటి యజమానిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్లాన్ లేకుండా బిల్డింగ్ కడుతున్నా పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి సత్య నారాయణ మూర్తిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్మిక శాఖ అధికారి సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సెక్రటరీ బత్తుల మురళీకృష్ణ, తోట శ్రీను, ఎర్రా రామకృష్ణ, అల్లాడ అప్పారావు, పాల్గొన్నారు.

# ఎన్నికల విధులపై శిక్షణ

శిక్షణా శిబిరంలో మాట్లాడుతున్న ఆర్‌ఒ వెంకటరావు

ప్రజాశక్తి - కాకినాడ

పోలింగ్ రోజున విధులు నిర్వర్తించే ఒపిఒలకు సోమవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక పిఆర్ ప్రభుత్వ కళాశాలలో ఈ కార్యక్రమం జరిగింది. రెండు రోజులు పాటు జరిగే శిక్షణలో దాదాపు 2400 మంది ఒపిఒలకు శిక్షణ ఇవ్వనున్నారు. ప్రతిరోజు నాలుగు బ్యాచ్‌లుగా విభజించి ఈ శిక్షణ ఇస్తున్నారు. సుమారు 31 మంది మాస్టర్ ట్రైనర్లు వీరికి శిక్షణ ఇస్తున్నారు. ఎన్నికల పోలింగ్ సందర్భంగా చేపట్టాల్సిన విధులు, సాంకేతికపరమైన, చట్టపరమైన అంశాలు, ఇవిఎం, వివి ప్యాట్ల నిర్వహణ తదితర అంశాలపై వారికి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కాకినాడ సిటీ నియోజకవర్గ ఆర్ఒ జె.వెంకటరావు మాట్లాడుతూ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించడంలో ఇటువంటి శిక్షణ ఎంతో దోహదపడుతుందన్నారు. శిక్షణా కార్యక్రమాలను అవగాహన చేసుకుని ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో ఒపిఒలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ఒ చెల్లన్న దొర, ఇతర ఎన్నికల సిబ్బంది ఉన్నారు.

తాళ్లరేవులో టిడిపిలో చేరిన వారితో దాట్ల సుబ్బరాజు

## పలువురు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - తాళ్లరేవు, కోటనందూరు

మండలంలోని గాడిమొగ పంచాయతీ పెదవలస గ్రామం నుంచి పలువురు యువకులు స్థానిక టిడిపి నాయకులు లంకె సూరరాజు, పోతాబత్తుల కృష్ణ, ఎంజిఆర్ ఆధ్వర్యంలో సోమవారం టిడిపిలో చేరారు. టిడిపి ముమ్మిడివరం నియోజకవర్గ అభ్యర్థి దాట్ల సుబ్బరాజు వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. తమ ప్రభుత్వ పాలనలో పలు గ్రామాల మధ్య ఉన్న సమస్యలను పరిష్కరించి ప్రజలందరికీ సురక్షితంగా తాగునీటిని అందించినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు పోతాబత్తుల బ్రహ్మం, బొడ్డ శ్రీను, గంగాధర్, ముమసాని సూర్య చంద్ర, అరదాడి సూరరాజు,చెక్క వీరబాబు పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రమైన రౌతులపూడి గ్రామానికి చెందిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ ఛైర్మన్ క్రైసర్ల సత్యనారాయణ, సొసైటీ మాజీ డైరెక్టర్ ఎర్ర వరహాల దొరతో పాటు పలువురు టిడిపిలో చేరారు. మాజీ ఎంపిపి ఇట్టమ శెట్టి భాస్కర్ బాబు ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి ప్రతిపాడు నియోజకవర్గ అభ్యర్థి వరుపుల సత్యప్రభ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

## వైసిపిలోకి పలువురి చేరిక

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక డి కన్వెషన్ హాల్లో సోమవారం పలువురు వైసిపిలో చేరారు. కాకినాడకు చెందిన రామదేవు బాలత్రిపుర సుందరి, రామదేవు దుర్గాప్రసాద్ దంపతులు, దీప్ అనుచరులు పద్మావతి, విజయ, జాడ రాజు, సంగాని సత్యంకు వైసిపి ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సునీల్‌తోపాటు, ఎంఎల్‌ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. పార్టీలో చేరిన వారంతా వైసిపి విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఇన్‌ఛార్జ్ ముక్తేశ్వరరావు, కూడ ఛైర్మన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, కాకినాడ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పసుపులేటి వెంకటలక్ష్మి, మాజీ కార్పొరేటర్ రోకళ్ళ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బంగారు రుద్రాక్ష మాల బహూకరణ

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట భీమేశ్వర స్వామికి 56 తెలుగు అక్షరమాలతో కూడిన బంగారు రుద్రాక్షమాలను సోమవారం ఆలయ ఇఒ బల్ల నీలకంఠంకు విశాఖపట్నంకు చెందిన దాత ఆత్మకూరి వెంకటరాజు బహూకరించారు. సుమారు రూ.2 లక్షల విలువ చేసే బంగారు రుద్రాక్ష మాలను నంది మండపంలో దాత కుటుంబీకులు అందచేశారు. ఈ సందర్భంగా దాత కుటుంబానికి ఆలయ పండితులు వేద ఆశీర్వావనాలు, ప్రసాదాలు అందజేశారు.

## నేడు కాజులూరు మండల సమావేశం

ప్రజాశక్తి - కాజులూరు

మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ ఐ.రత్నరాజు తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు ఎంపిపి మాత భారతి అధ్యక్షతన జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు హాజరుకావాలని, అలాగే మండల స్థాయి అధికారులు తమ తమ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన నివేదికలతో హాజరుకావాలని ఆదేశించారు.

## మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట భీమేశ్వరాలయం వద్ద వేసవి దృష్ట్యా మజ్జిగ చలివేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి బళ్ల నీలకంఠం ఆధ్వర్యంలో ఆలయం వద్ద భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణీ చేశారు. ఈ ఏడాది ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో ఆలయానికి విచ్చేసే భక్తుల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ పంపిణీ చేపడుతున్నట్లు నీలకంఠం తెలిపారు. తొలిరోజు సుమారు 500 లీటర్ల మజ్జిగను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.

## వైసిపి ఎన్నికల కార్యాలయం ప్రారంభం

కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న లగుడు శ్రీనివాస్

ప్రజాశక్తి - కోటనందూరు

వైసిపి మండల ఎన్నికల కార్యాలయాన్ని ఎంపిపి లగుడు శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ గరిసింగ్ శివలక్ష్మి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి పనిచేయాలన్నారు. సిఎంపై జరిగిన రాళ్లదాడిని ఆయన ఖండించారు. ప్రజాస్వామ్యంలో హింసకు దారి లేదని అన్నారు. తుని మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ వెలగా వెంకటకృష్ణజీ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మంత్రి దాడిశెట్టి రాజా 30 వేల ఆధిక్యతతో విజయం సాధిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ చింతకాయల చినబాబు, గొర్ల రామచంద్రరావు, సర్పంచులు జిగటల వీరబాబు, ఎస్.రాంబాబు, నల్లమిల్లి గోవిందు, వైసిపి నాయకులు సుర్ల రాజు, కురందాసు రాము, కురుప్రోలు కృష్ణ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ ఉషారాణి

## నీటి ఎద్దడి నివారణకు చర్యలు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల పరిధిలో మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంపిపి పెంకే సత్యవతి అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచినీటి సమస్యపై ఎప్పటికప్పుడు సమీక్షిం చాలన్నారు. జడ్‌పిటిసి జి.సూరిబాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి ఎద్దడి రాకుండా సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. ఎంపిడిఒ ఉషారాణి మాట్లాడుతూ ఇప్పటికే అన్ని గ్రామాల సిబ్బందితో మంచి నీటి సరఫరాపై సమీక్షించామన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి మిర్యాల రాజా, ఇన్‌ఛార్జ్ ఇఒపిఆర్‌డి నక్కా సత్యనారాయణమూర్తి, సిడిపిఒ జి ఉష, మండల పరిషత్ కార్యాలయ ఎఒ సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.

# మహిళలకు సర్టిఫికెట్ల అందజేత

సర్టిఫికెట్‌ను అందిస్తున్న కెనరా బ్యాంకు మేనేజర్

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

కుట్టు మిషన్ శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు సర్టిఫి కెట్లను అందజేశారు. సోమవారం మూలపేటలో అరబిందో కార్యా లయంలో శిక్షణ పూర్తి చేసుకున్న 25 మంది మహిళలకు సర్టిఫికెట్స్‌ను అందదం జరిగిందని అరబిందో ఫార్మా ఫౌండేషన్ డైరెక్టర్స్ కె.నిచ్చా నంద రెడ్డి, పి శరత్ చంద్ర తెలిపారు సెజ్ ప్రాంత గ్రామాలను విద్య, వైద్యం మౌలిక సదుపాయాల కల్పనలో అనేక అభివృద్ధి కార్య క్రమాలను చేపడుతుందని తెలి పారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. దీనిలో భాగంగా మహిళ సాధికారతకు అరబిందో ఫౌండేషన్ మహిళలకు రెండు నైపుణ్య అభివృద్ధి కేంద్రాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుట్టు మిషన్ పూర్తి చేసుకున్న మహిళలు కెనరా బ్యాంక్ ధర్మారావు, డి సుధాకర్రేతుల మీదుగా సర్టిఫి కెట్లు అందజేయడం జరిగింద న్నారు. మహిళలకు కుట్టు పని, వీర పెయింటింగ్, డిజైనర్ బ్లౌజులు మొదలైన వాటిలో శిక్షణ ఇచ్చి ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాటు అంది స్తుందని తెలిపారు. నైపుణ్యమైన శిక్షకులచే నాణ్యమైన శిక్షణ అందించి మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు అరబిందో ఫౌండేషన్ సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# క్యాంపస్ సెలక్షన్స్‌లో 104 మంది ఎంపిక

విద్యార్థులతో కళాశాల యాజమాన్యం ప్రతినిధులు

ప్రజాశక్తి - కోటనందూరు

స్థానిక శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అనుబంధ సంస్థ స్పేసెస్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలో 1014 మంది విద్యార్థులు ఎంపిక య్యారు. ఈ నెల 12వ తేదీన నిర్వహించిన ఇంటర్వ్యూ లు డేటా ప్రో ఆధ్వర్యంలో జరిగాయి. డిఫైన్ ప్రో, రెండ్వుడ్, నవతా, అపోలో, ముత్తూట్ కంపెనీలు ఈ ఇంటర్వ్యూలలో పాల్గొన్నారు. కళాశాల నుంచి ఫైనల్ ఇయర్ బిఎస్‌సి, బీకాం, బిబిఎ చదువుతున్న పూర్తయిన విద్యార్థులు సుమారు 200 మంది పాల్గొన్నారు. ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలకు హాజరైన డేటా ప్రో సంస్థ హెచ్ఆర్ సి.తేజ పాల్గొని విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించారు. సంస్థకు సంబంధించిన పద్ధతులను, నియమాలను వివరించారు. అనంతరం ఎంపిక ప్రక్రియలో 104 మంది విద్యార్థులు వివిధ కంపెనీలు డిఫైన్ ప్రో -72, రెండ్వుడ్ -7, నవతా -5, అపోలో -7, ముత్తూట్ -13 మంది పని చేయుటకు అర్హత సాధించార ని సహాయ కార్యదర్శి సిహెచ్. విజయ్‌ప్రకాష్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సిహెచ్ వి.కె.నరసింహారావు అభినం దనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఫైన్ కంపెనీ హెచ్ఆర్ డేవిడ్ సురేందర్, సంస్థల ఎగ్జిక్యూటివ్స్ ఎస్.సుధీర్, డి.వేదవ్యాస్ పాల్గొన్నారు.

# ప్రచారాలు, సభలకు అనుమతులు రద్దు చేయాలి

ప్రజాశక్తి - సామర్లకోట

ఎన్నికల ప్రచార సభల్లో ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటున్న తరుణంలో ఎన్నికల ప్రచారాలు, సభలను ఎన్నికల సంఘం రద్దు చేయాలని భారత్ మాత సేవా పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ గొరకపూడి చిన్నయ్యదొర కోరారు. సోమవారం తన నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్ర ఎన్నికల ప్రచారాల్లో అనాగరికత చోటు చేసుకుంటుందన్నారు. సిఎం జగన్‌తోపాటు కూటమి నాయకులైన జనసేన రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌పైనా రాళ్ళతో దాడులు జరగడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. నగదు రహిత ఎన్నికలకు ఎన్నికల సంఘం చేపడుతున్న వాహన తనిఖీల మాదిరిగానే మరో అడుగు ముందుకేసి ప్రశాంతంగా ఎన్నికలు జరగడానికి ఎన్నికల ప్రచారాలు, సభలు, సమావేశాలకు అనుమతులను రద్దు చేయాలని కోరారు. కేవలం మీడియా, సోషల్ మీడియా, ఇతర మాధ్యమిక ప్రచార సాధనాల ద్వారా మాత్రమే ప్రచారాలు నిర్వహించేలా దృష్టి సారించాలని ఎన్నికల సంఘానికి ఆయన సూచించారు.

# నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లావ్యాప్తంగా ఈ నెల 18 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభవుతుందని, నామినేషన్ల స్వీకరణలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జె.నివాస్ సోమవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఆయా రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలు, కాకినాడ లోక్‌సభ నియోజకవర్గానికి కాకినాడ కలెక్టరేట్‌లోని ఆర్‌ఒ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరిస్తారన్నారు. నామినేషన్ల స్వీకరణకు రిటర్నింగ్ అధికారులు ఫామ్-1 నోటిఫికేషన్‌ను ఈనెల 18న విడుదల చేస్తారన్నారు. ఈ నెల 18 నుంచి 25 వరకూ ప్రభుత్వ సెలవులు మినహాయించి మిగిలిన అన్ని రోజుల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. ఈనెల 26న నామినేషన్ల స్క్రూటినీ నిర్వహించడం

జరుగుతుందన్నారు. 29 వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉందన్నారు. ఉపసంహరణ అనంతరం పోటీలో నిలిచిన అభ్యర్థులను ఫామ్-7ఎ ద్వారా ప్రకటిస్తామన్నారు. మే 12న పోలింగ్ సిబ్బందికి ఇవిఎంలు, వివి ప్యాట్లు, స్టేషనరీ ఇతర పోలింగ్ సామాగ్రి అందజేస్తామని, ముందుగా నిర్ణయించిన రూట్ మ్యాప్ మేరకు ఆయా పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని వాహనాల్లో పంపనున్నట్లు ఆయన తెలిపారు. మే 13న పోలింగ్ ప్రక్రియ జరుగుతుందన్నారు.

**ఓటింగ్ శాతం పెంచడమే ప్రధాన లక్ష్యం..**

జిల్లాలో గతానికి కంటే ఎక్కువగా ఓటింగ్ శాతం పెంచడమైన ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎపిక్ కార్డుతోపాటు 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా చూపించి ఓటు హక్కు వినియోగించుకోవచ్చున్నారు. ఇసిఐ గుర్తింపు పత్రాలు గల పాత్రికేయులకు కూడా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాట్లు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇస్తున్న కేంద్రాల్లో ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

**జిల్లావ్యాప్తంగా ముమ్మరంగా తనిఖీలు**

జిల్లావ్యాప్తంగా ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. రూ.50వేల కంటే ఎక్కువ నగదు తీసుకెళ్తుంటే ఆధారాలు తప్పనిసరిగా చూపాలన్నారు. జిల్లాలో 8 చెక్ పోస్టులతోపాటు ఎస్‌ఎస్‌టి, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ముమ్మరంగా తనిఖీ చేస్తున్నట్లు చెప్పారు.

## స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సిపిఎం రూరల్ మండల కన్వీనర్ మేడిశెట్టి వెంకటరమణ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక వలసపాకల గ్రామ పంచాయతీ వద్ద గ్రామస్తులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వాకలపూడి, వలసపాకలలో భారీ పరిశ్రమ గోదావరి ఫెర్టీ లైజర్ ఉండేదని, 2002లో కోరమండల్ పరిశ్రమగా ప్రయివేటీకరణ అయ్యిందని అన్నారు. ఈ పరిశ్రమ స్థాపన కోసం సేకరించిన భూములన్నీ వలసపాకలు, వాకలపూడి గ్రామల నుంచే తీసుకున్నారని తెలిపారు. అయితే స్థానికులకు 10 మందికి మాత్రమే ఉద్యోగాలు ఇచ్చారని, అవి కూడా కోర్టు ద్వారా పోరాడాల్సివచ్చిందన్నారు. తక్షణమే కోరమండల్ ఇంటర్నేషనల్ యాజమాన్యం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుచేసి స్థానికులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం యాజమాన్యానికి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సత్తిబాబు, శివరాజు, రాంబాబు, నాగేశ్వరరావు, రమణ పాల్గొన్నారు.

## పలువురు వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి - ఏలేశ్వరం, కాజులూరు, తాళ్లరేవు

ఏలేశ్వరం మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన 22 మంది వాలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. ఈ మేరకు వారి రాజీనామా పత్రాలను గ్రామ కార్యదర్శి వర్మకు అందజేశారు. వాలంటీర్ల రాజీనామా పత్రాలు అందచేసి వైసిపి నాయకులతో కలిసి చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అలాగే కాజులూరు మండలంలోని కోలంక సచివాలయం పరిధిలో పనిచేస్తున్న 14 మంది వాలంటీర్లు రాజీనామాలు చేశారు. సంబంధిత రాజీనామా పత్రాలను వెల్ఫేర్ అసిస్టెంట్ సిద్దార్థరెడ్డికి అందించారు. తాళ్లరేవు మండలం చొల్లంగి పేట సచివాలయం పరిధిలో పనిచేస్తున్న 17 మంది వాలంటీర్లు రాజీనామాలు చేశారు. రాజీనామా పత్రాలను సచివాలయం మహిళా పోలీసుకు అందజేశారు.

## 23న సత్యప్రభ నామినేషన్

ప్రజాశక్తి - ఏలేశ్వరం

టిడిపి ప్రత్తిపాడు నియోజకవర్గం అభ్యర్థి వరుపుల సత్యప్రభ ఈనెల 23 వతేదీన ప్రత్తిపాడులో నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ మేరకు ప్రత్తిపాడు మండలం వొమ్మంగి గ్రామంలో జరిగిన నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశంలో ఆమె వెల్లడించారు. నియోజకవర్గ నలుమూలల నుంచి నాయకులు, కార్యకర్తలు ప్రజలు తరలిరావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం, రౌతులపూడి ఎంపిపిలు గొల్లపల్లి బుజ్జి, గంటుమళ్ల రాజ్యలక్ష్మి, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని ఇంజరం పంచాయతీ వద్ద ప్రజాసంఘాల నాయకులు టేకుమూడి ఈశ్వరరావు, వడ్డి ఏడుకొండలు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ముద్దన వెంకటశివరామప్రసాద్ పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు కోరుకొండ కిరణ్ కుమారి, చంటి, ఉప సర్పంచ్ కోరుకొండ అప్పారావు, పెయ్యల కొండబాబు, అత్తిలి బాబురావు, దడాల సువర్ణలత, వెంకటరమణ, శ్రీను మాస్టారు, స్థానికులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో 4వ స్థానం సాధించిన రాధ

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం దివిలి బివిఎస్ఆర్ కళాశాలకు చెందిన బత్తుల రాధ ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో 4వ స్థానం సాధించిందని కళాశాల ఛైర్మన్ మెయిళ్ళ నూకరాజు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పిఠాపురం మండలం మంగితుర్తి గ్రామానికి చెందిన బత్తుల సూర్యనారాయణ కుమార్తె బత్తుల రాధ 470 మార్కులకు 463 మార్కులు సాధించిందన్నారు. రాష్ట్రస్థాయిలో 4వ స్థానం సాధించిన రాధను కళాశాల ఛైర్మన్ మెయిళ్ళ నూకరాజు, ప్రిన్సిపల్ ఎస్.పి. రావు, డైరెక్టర్ రాంబాబు అభినందించారు.

## కొవ్వొత్తులతో వైసిపి శ్రేణుల నిరసన

ప్రజాశక్తి - యు. కొత్తపల్లి

సిఎం జగన్‌పై రాయి దాడికి నిరసనగా వైసిపి శ్రేణులు కొవ్వొత్తులు వెలిగించి నిరసన వ్యక్తం చేశారు. సోమవారం మండలంలోని వాకతిప్ప వద్ద గల వైసిపి కార్యాలయం వద్ద వైసిపి నాయకుడు రావు చిన్నారావు ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ క్రి చిన్నారావు, ఉపసర్పంచ్ రామకృష్ణ, పార్టీ అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## దొరబాబు సతీమణి ప్రచారం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక 15వ వార్డు పరిధిలోని వరహాలయ్య పేట, రామారావు పేట తదితర ప్రాంతాలలో సోమవారం వైసిపి పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి దవులూరి దొరబాబు సతీమణి చంద్రకళ ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, కనకాల మహాలక్ష్మి, అగ్రో డైరెక్టర్ సయ్యద్ జానీ, వైసిపి పట్టణ అధ్యక్షులు కాపుగంటి కామేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేస్టేషన్‌లో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి - సామర్లకోట

తనిఖీలు నిర్వహిస్తున్న గౌస్‌బేగ్

సామర్లకోట రైల్వే స్టేషన్లో రైల్వే ఇన్స్పెక్టర్ గౌస్‌బేగ్ సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం నగదు, ఇతర నిషేధ వస్తువుల తరలింపుల విషయంలో తీసుకునే జాగ్రత్తల విషయంలో తొలుత స్థానిక ఆర్‌పి ఎస్ఐ బి.లోవ రాజు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం స్టేషన్లోని ప్లాట్ఫారాలు, పార్సిల్ సామాగ్రి తరలించే ట్రాలీలను, రన్నింగ్ రైలులో ప్రయాణికుల బ్యాగ్‌లను ఆయన స్థానిక సిబ్బందితో కలసి తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పలువురు జనసేనలో చేరిక

ప్రజాశక్తి - కరప

కరప చివరి ప్రాంతమైన పేపకాయలపాలెం చెందిన జనసేన పార్టీ నాయకుడు భోగిరెడ్డి కొండబాబు ఆధ్వర్యంలో వైసిపి నాయకుడు ఒంటెద్దు వీరబాబుతోపాటు, ఆయన అనుచరులు జనసేన పార్టీలో చేరారు. వీరికి జనసేన పార్టీ రూరల్ నియోజకవర్గ అభ్యర్థి పంతం నానాజీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## నగర ప్రగతికి నిఘంటువు సీతారామమూర్తి

ప్రజాశక్తి - కాకినాడ

జ్యోతుల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రముఖులు

కాకినాడ నగర ప్రగతికి నిఘంటువు జ్యోతుల సీతారామమూర్తి అని పలువురు వక్తలు కొనియాడారు. సోమవారం కాకినాడ మున్సిపల్ మాజీ ఛైర్మన్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఛైర్మన్స్ ఛాంబర్ కార్యదర్శి జ్యోతుల సీతారామమూర్తి సంస్మరణ సభ పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు అధ్యక్షతన జరిగింది. టౌన్ హాల్ సమావేశ మందిరంలో జరిగిన సంస్మరణ సభలో తొలుత జ్యోతుల చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్పోరేషన్ కార్యాలయ నూతన భవనానికి ఆయన పేరిట నామకరణం చేసి జ్యోతుల విగ్రహాన్ని నగరంలోని ప్రధాన కూడలిలో ఏర్పాటు చేయాలని సభ తీర్మానం చేసింది. 20వ దశాబ్ద నగర స్థాయి తాగునీటి సౌకర్యాల కోసం అప్పటి పట్టణ స్థాయిలోనే చేపట్టిన పురపాలక అధ్యక్ష విజన్ అద్భుతమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ బీరక చంద్రశేఖర్, మాజీ మేయర్లు పొలసపల్లి సరోజ, సుంకర పావని, సుంకర శివప్రసన్న, కేంద్ర మాజీ మంత్రి మల్లిపూడి మంగపతి పళ్లంరాజు, జి.బేబీరాణి, జవహర్ ఆలీ, వైడి.రామారావు, జాన్ జోసఫ్, ఇజాజుద్దీన్, టి.రాజా, గంగా సూరిబాబు పాల్గొన్నారు. మే 4న సివికె.రావు, జ్యోతుల సీతారామమూర్తి, కెఇ.ప్రభా జోసఫ్ పేరిట స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి ప్రతి ఏటా ముగ్గురు యువతీ యువకులకు వారి పేరిట స్మారక అవార్డులు ఇస్తామని నిర్వాహకులు ప్రకటించారు. పెద్దింశెట్టి రామకృష్ణ వందన సమర్పణ చేశారు.

## టిక్కెట్ల ధరల పెంపుపై ఆందోళన

ప్రజాశక్తి - పిఠాపురం

దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న పిఠాపురం పాదగయక్షేత్రంలో దర్శనాలు, వివిధ రకాల పూజా కార్యక్రమాలకు సంబంధించి రుసుములను పెంపును వ్యతిరేకిస్తూ బ్రాహ్మణ సేవాపరిషత్, కుక్కుటేశ్వర పురోహిత సంఘం, స్వచ్ఛంద సంస్థలు, ధార్మిక సంస్థల ఆధ్వర్యంలో క్షేత్రం వద్ద ధర్నా చేసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆలయంలో దర్శనాలు, వివిధ రకాల పూజా కార్యక్రమాలకు సంబంధించి రుసుములను అమాంతం పెంచేస్తూ, అభ్యంతరాలుంటే తెలపాలంటూ దేవాదాయశాఖ అధికారులు ఉత్తర్వు జారీ చేశారని అన్నారు. పెంపు నిర్ణయంతో భక్తులు ఇబ్బందులకు గురవుతారని, వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించాల్సింది పోయి భక్తులపై భారం మోపడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు యనమండ్ర సూర్య నారాయణ, పొక్కులూరి నారాయణ సోమయాజులు, దువ్వా వెంకటేశ్వరరావు, కొండేపూడి శంకర్రావు, తోలేటి శిరీష, పల్లంరాజు, సురేంద్రదత్తు, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

## సృజనాత్మతకు, కళకు పరిమితి లేదు

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

భావోద్వేగాలను, భావాలను రంగుల ద్వారా వ్యక్తీకరించే మార్గమే కళ అని, దీనిలోని సృజనాత్మతకు పరిమితి లేదని జాతీయ పురస్కార గ్రహీత మంచం సుబ్రహ్మణ్యేశ్వరరావు అన్నారు. సోమవారం అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ కళా దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతిలో కళాకారులు పోషిస్తున్న పాత్రను నెమరువేసుకునేందుకే ప్రతి ఏటా ఏప్రిల్ 15న కళా దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నట్లు చెప్పారు. సృజనాత్మకతపై అవగాహన కల్పించడం ఈ దినోత్సవ లక్ష్యమని అన్నారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వర రావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శిరీష, రవిశంకర్ పట్నాయక్ పాల్గొన్నారు.

## యనమల దివ్య ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - కోటనందూరు

మండలంలోని బొద్దవరం గ్రామంలో టిడిపి తుని నియోజకవర్గ అభ్యర్థి యనమల దివ్య ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి టిడిపి ఎన్నికల మేనిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను ఓటర్లకు అందచేశారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు వెంకటేష్, అంకమరెడ్డి రమేష్, బంటుపల్లి వెంకటేశ్వరరావు, పెనుముచ్చు నాగేశ్వరరావు, ఎర్ర చిన్నసత్యనారాయణ పాల్గొన్నారు.

## వాటర్ కూలర్ బహూకరణ

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని జి మేడపాడు జడ్‌పిఉన్నత పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం వైభవ్ జ్యువెలర్స్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఉష వాటర్ కూలర్‌ను సోమవారం బహూకరించారు. హైస్కూల్ హెచ్‌ఎం జి పాండవులకు వైభవ్ జ్యువెలర్స్ డిస్ట్రిక్ మేనేజర్ రాజేంద్రబాబు, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మార్కెటింగ్ ఆర్.శ్రీనివాసరావు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సంస్థ సిఎస్‌ఆర్ నిధుల ద్వారా అందజేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా వైభవ్ జ్యువెలర్స్ నిర్వాహకులకు ఉపాధ్యాయులు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రూ.17.30 కోట్ల నగదు, మద్యం, వస్తువులు సీజ్

ప్రజాశక్తి - కాకినాడ

ఎన్నికల కోడ్ పటిష్ట అమలులో భాగంగా ఎలక్షన్ సీజుర్ మేనేజ్మెంట్ సిస్టమ్ ద్వారా మార్చి 16వ తేదీ నుంచి ఏప్రిల్ 15వ తేదీ వరకు నెల రోజుల కాలంలో జిల్లావ్యాప్తంగా రూ.17.30 కోట్ల విలువైన నగదు, మద్యం, వస్తువులను సీజ్ చేసినట్లు కలెక్టర్ జె.నివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో రూ.కోటీ 37 లక్షల 135 వేలు నగదు, రూ.కోటి 34 లక్షల 74 వేల విలువైన 1,40,419 లీటర్ల మద్యం, రూ.13 లక్షల 40 వేల విలువైన 2,26,213 గ్రాముల మాదక ద్రవ్యాలు, రూ.14 కోట్ల 14 లక్షల రూపాయల విలువైన 60,044 గ్రాముల వెండి, బంగారం, రూ.30 లక్షల 51 వేల విలువైన 58 వేలు వివిధ ప్రలోభాలకు గురిచేసే సామాగ్రిని సీజ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

## పోలింగ్ నిర్వహణలో ఓపిఒలదే కీలకపాత్ర

ప్రజాశక్తి - పెద్దాపురం

పోలింగ్ నిర్వహణలో ఓపిఒలదే కీలకపాత్ర అని ఆర్‌ఒ జె.సీతారామారావు అన్నారు. స్థానిక లూథరన్ హైస్కూల్లో 421 మంది ఓపిఒలకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలన్నారు. పోలింగ్ సమయంలో ఓపిఒలు మరింత సమన్వయంతో పని చేయాలన్నారు. ఇవిఎం, వివి ప్యాట్ పనితీరు, ఓపిఒ డైరీ, ఇతర డాక్యుమెంట్లు నిర్వహణలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఒ సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్, కె.వి పద్మావతి, రామారావు, డిటిలు భానుకుమార్, పద్మజ పాల్గొన్నారు.

# ఎన్నికల్లో పిఒ, ఎపిఒల పాత్ర కీలకం

ప్రజాశక్తి-అమలాపురం

సాధారణ ఎన్నికల నిర్వహణలో పిఒ, ఎపిఒల పాత్ర అత్యంత కీలకమని సిపిఒ, ఎన్నికల నిర్వహణ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు వెల్లడించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి భవన్‌లో పిఒలు, ఎపిఒల శిక్షణ కార్యక్రమంలో పోలింగ్ సిబ్బందికి అవగాహన కల్పించారు. మాస్టర్ ట్రైనీలు మాట్లాడుతూ ప్రిసైడింగ్ అధికారిగా విధులు నిర్వహించడం గొప్ప అవకాశమని పేర్కొన్నారు. ఒక్క తప్పు కూడా జరగకుండా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ, విధులు, ఇవిఎంలు, వివి.ప్యాట్ల పనితీరుపై పిఒలు, ఎపిఒల పనితీరుపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో పోలింగ్ రోజున, సంబంధిత పోలింగ్ బూత్‌లో పిఒదే పూర్తి అధికారమని చెప్పారు. అందరి విధులపైనా పిఒలకు అవగాహన ఉండాలని సూచించారు. రీ పోలింగ్‌కు ఎక్కడా అవకాశం ఇవ్వకూడదని, ఎట్టి పరిస్థితుల్లోనూ తప్పులు, పొరపాట్లు జరగకూడదని స్పష్టం చేశారు. ప్రతి చోటా పోలింగ్‌కు 90 నిమిషాల ముందే తప్పనిసరిగా మాక్ పోల్ రాజకీయ పార్టీలు ఏజెంట్ల సమక్షంలో నిర్వహించాలని చెప్పారు. అనంతరం ఇవిఎంలలో పోలైన ఓట్లను డిలీట్ చేయాలని, వివి.ప్యాట్లు ఖాళీ చేసి సీల్ వేసి సాధారణ పోలింగ్‌కు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు సిద్ధం చేసి ఓటింగ్ సమయానికి ప్రారంభించాలన్నారు. పోలింగ్ ప్రక్రియలో ఏమైనా అనుమానాలు ఉంటే ఇప్పుడే నివృత్తి చేసుకోవాలన్నారు. పిఒలు, ఎపిఒలకు అన్ని అంశాల పట్ల సమగ్ర అవగాహన ఉన్నప్పుడే, ఓటింగ్ ప్రక్రియ సజావుగా పూర్తవుతుందని స్పష్టం చేశారు. పిఒలు, ఎపిఒలు విధి నిర్వహణలో పారదర్శకంగా, అత్యంత బాధ్యతాయుతంగా నిర్లక్ష్యానికి తావు లేకుండా వ్యవహరించాలని సూచించారు. వివిధ అంశాల పట్ల సంపూర్ణ అవగాహన ఏర్పడటానికి, ఎన్నికల కమిషన్ పంపించిన వీడియోలను కూడా చూడాలని సూచించారు. శిక్షణకు వచ్చిన వారితో వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసి వివిధ అంశాల గూర్చి చర్చించుకోవాలన్నారు. ఓటింగ్ ప్రారంభించే ముందు మాక్ పోల్ అత్యంత కీలకమని మాక్ పోల్ నిర్వహిం చకపోతే, ఎన్నిక రద్దయ్యే ప్రమాదం ఉందని వారు స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా 17 ఎ, 17 సి తదితర ముఖ్యమైన పత్రాలను పోలింగ్ అనంతరం అవసరమైన అన్ని పత్రాలను సంపూర్ణంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న నాగేశ్వరరావు

పరీక్షలను పరిశీలిస్తున్న ఎంఇఒ పివి.సుబ్బరాజు

## విద్యార్థుల సంవత్సరాంత పరీక్షల పరిశీలన

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రంలోని శ్రీబొబ్బా జయశ్రీ జెడ్‌పి బాలికల హైస్కూల్లో ఆరు నుంచి తొమ్మిది తరగతి విద్యార్థులకు జరుగుతున్న యాన్యువల్ ఎగ్జామ్స్‌ను ఎంఇఒ-2 పివి.సుబ్బరాజు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి తరగతికీ ఏడాది చివరన జరిగే పరీక్షల ముందుగా ఇంటర్, తర్వాత పదికి పబ్లిక్ పరీక్షలతో పాటుగా ఒకటి నుంచి ఐదు వరకు గల ప్రథమ తరగతి విద్యార్థులకు పరీక్షలు పూర్తయ్యాయన్నారు. ప్రస్తుతం 6 నుంచి 9 వరకు గల విద్యార్థులకు చివరి పరీక్షలు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. వారికి ఆయా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన మౌలిక వస్తువుల కల్పనపై ఆరా తీసినట్టు తెలిపారు. ఎండలు అధికంగా ఉన్నాయని పరిశుభ్రమైన తాగునీరు విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన

ప్రజాశక్తి-ముమ్మిడివరం

అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ముమ్మిడివరం ఉప అగ్ని మాపక కేంద్రం ఇన్‌ఛార్జి అధికారి కెవిఎం.కొండబాబు పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బస్టాండ్, మార్కెట్ సెంటర్, బళ్ల గేటు సెంటర్‌లో సోమవారం అగ్ని ప్రమాదాలు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదాల బారిన పడిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్రం సిబ్బంది కెవిఎస్.నారాయణ, కె.శ్రీనుబాబు పాల్గొన్నారు.

## 1,200 మంది వాలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి-మండపేట

నియోజకవర్గంలో సుమారు 1200 మంది వాలంటీర్లు సోమవారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. తాము సిఎం వైఎస్.జగన్ తిరిగి ముఖ్యమంత్రి కావాలంటే తామే స్వయంగా రంగంలోకి దిగాలని తీర్మానించుకుని ఈ రాజీనామాలు చేసినట్టు వారు తెలిపారు. వీరి సమావేశంపై కొందరు సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయడంతో ఫ్లయింగ్ స్క్వాడ్ లీడర్ ఇఒపిఆర్‌డి ఐదంరాజు, మున్సిపల్ మేనేజర్ తాతపూడి కనకరాజు సూర్య ఫంక్షన్ హాల్లో సమావేశానికి చేరుకుని వీడియో చిత్రీకరించారు. వైసిపి పట్టణ అధ్యక్షుడు ముమ్మిడివరపు బాపిరాజు మాట్లాడుతూ తమ దగ్గర సమావేశానికి సంబంధించిన అనుమతులు ఉన్నాయని, సంబంధిత మున్సిపల్ అధికారులు ఇచ్చిన అనుపతి పత్రాలు చూపించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, మున్సిపల్ చైర్పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి, రెడ్డి రాధాకృష్ణ, కర్రి పాపారాయుడు, వాలంటీర్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రకాష్

## కాపులను ఇబిసిలో చేర్చాలి

ప్రజాశక్తి-అమలాపురం

కాపులను ఇబిసిలో చేర్చేందుకు సిద్ద పడ్డ తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వాలని కాపు నాయకుడు ఆరేటి ప్రకాష్ అన్నారు. అమలాపురం కాపు కళ్యాణ మండపంలో సోమవారం జరిగిన జెఎసి సమావేశానికి మెట్ల రమణబాబు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఆకుల రామకృష్ణ మాట్లాడుతూ ఈసారి టిడిపిని బలపరిచి తమ హక్కులను కాపులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. మెట్ల రమణబాబు మాట్లాడుతూ కోనసీమలోని జనసేన, టిడిపి అభ్యర్థుల గెలుపులో కాపులు ముఖ్య భూమిక పోషించాలని అన్నారు. ఈ అయిదు సంవత్సరాల్లో కోనసీమలోని కాపుల్లో ఎవరికీ సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని సలాది రామకృష్ణ అన్నారు. ఈసారి కాపులకు సరైన న్యాయం జరగాలంటే టిడిపి కూటమి వల్లే సాధ్యమని కాపు నాయకుడు నల్లా పవన్ కుమార్ అన్నారు. కాపులు తమ హక్కులను కాపాడుకునే దిశగా పయనించాలని మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్ అన్నారు. జనసేన నాయకులు కంచిపల్లి అబ్బులు మాట్లాడారు.

# హోరాహోరీగా అభ్యర్థుల ఎన్నికల ప్రచారం

**పలు రాజకీయ పార్టీలకు చెందిన అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల అభ్యర్థులు సోమవారం ఆయా సెగ్మెంట్లలో ప్రచారం నిర్వహించారు.**

ప్రజాశక్తి-యంత్రాంగం

**అయినవిల్లి** జనసేన పార్టీ పి.గన్నవరం నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ, అమలాపురం పార్లమెంట్ అభ్యర్థి గంటి హరీష్ మాధూర్ సోమవారం పోతుకుర్రు, క్రాప, శంకరాయగూడెం గ్రామాల్లో ప్రచారం చేశారు. ఆయా ప్రాంతాల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తమ ప్రభుత్వం ఏర్పడగానే సమస్యలన చిత్తశుద్ధితో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రచారంలో నామన రాంబాబు, డొక్కా నాథ్‌బాబు, మద్దాల సుబ్రహ్మణ్యేశ్వరరావు, విళ్ల సుబ్బారావు పాల్గొన్నారు. **మామిడికుదురు** వైసిపి పి.గన్నవరం నియోజకవర్గ అభ్యర్థి విప్పర్తి వేణుగోపాల్ అప్పనపల్లి, పాశర్లపూడిలంక గ్రామాల్లో సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో మాజీ ఎంఎల్‌ఎ పాముల రాజేశ్వరీదేవి, సర్పంచ్ గెడ్డం మంగాలక్ష్మీ, ఎంపిటిసి బొంతు నీలిమ, కటకంసెట్టి ఆదిత్య, పిచ్చిక శివ నాగ సత్యనారాయణ (చిన్న), నగరం ఎంపిటిసి జాలెం అనూష, బొరుసు నరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం రూరల్** మండలం పేరూరులో టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు చేస్తున్న ఎన్నికల ప్రచారం సోమవారం కూడా జోరుగా సాగింది. కూటమి శ్రేణులతో కలిసి ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి, మాజీ ఎంపిపిలు బొర్రా ఈశ్వరరావు, యెరుబండి వెంకటేశ్వరరావు, సర్పంచులు పెద్దిరెడ్డి రాము, పెనుమాల సునీత, నాయకులు లింగోలు పండు, మట్టా మహాలక్ష్మి ప్రభాకర రావు, పొలమూరి ధర్మపాల్, పెచ్చెట్టి విజయలక్ష్మి, అధికారి జయ వెంకటలక్ష్మి, మంద గద్దయ్య తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు** వైసిపి పి.గన్నవరం అభ్యర్థి విప్పర్తి వేణుగోపాల్, పరిశీలకుడు చెల్లుబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యాన సోమవారం శెట్టిబలిజ ఆత్మీయ సమావేశం నిర్వహించారు.

# మీడియా కోఆర్డినేషన్ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-అమలాపురం

ప్రజాస్వామ్యంలో మీడియాకు కీలకమైన పాత్ర ఉందని సమగ్ర సమాచారం అందించేలా మీడియా సెంటర్ ఏర్పాటు చేసినట్టు కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో సాధారణ ఎన్నికలకు సంబంధించి మీడియా సర్టిఫికేషన్ మీడియా కో ఆర్డినేషన్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమగ్ర సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రసార మాధ్యమాలకు అందజేసి ప్రజలకు చేరేలా మీడియా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో మీడియా సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సాధారణ ఎన్నికలకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు ఎన్నికల సమగ్ర సమాచారాన్ని ప్రజలకు ఎప్పటికప్పుడు అందించాల్సిన అవసరం ఉందన్నారు. మీడియా సెంటర్ ద్వారా ఎన్నికలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని మీడియా ప్రతినిధులకు సకాలంలో అందజేసేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. కోనసీమ జిల్లాలోని ఏడు అసెంబ్లీ, ఒక పార్లమెంట్ నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికలు నిష్పక్షపాత, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో ప్రసార మాధ్యమాల సహకారం ఎంతో అవసరమన్నారు. అందువల్ల మీడియా ప్రతినిధులకు ఎన్నికల సమాచారాన్ని సకాలంలో అందించడంలో సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు సఫలీకతం కావాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో నియోజక వర్గాల మ్యాపులను, ఓటర్ల వివరాలు, పోలింగ్ స్టేషన్ల వివరాలు, ఎన్నికల అధికారుల వివరాలను ప్రత్యేక బోర్డుల ప్రదర్శనలు ఆయన తిలకించారు. ప్రస్తుతం ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా రూపొందించిన నివేదికల సమాచారాన్ని మీడియా సెంటర్లో ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి, జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయాల మార్గదర్శకాల మేరకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేసి మీడియా సెంటర్ ద్వారా నాణ్యమైన సేవలు అందించి ఎన్నికలను విజయవంతం చేయడంలో నిబద్ధతతో భాగస్వాములు కావాలని సూచించారు. ఇసిఐ మార్గదర్శకాలకు అనుగుణంగా మీడియా సహకారంతో విజయవంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడంలో మీడియా పాత్ర కీలకమని తెలిపారు. మే 13న పోలింగ్ జరగనుందని.. పోలింగ్‌కు ముందు, పోలింగ్ రోజున, పోలింగ్ తర్వాత దశలకు సంబంధించి ఎన్నికల సమాచారాన్ని, స్వీప్ కార్యక్రమాల సమాచారాన్ని మీడియా సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు అందిస్తానున్నారు. జిల్లాకు సంబంధించి ప్రదర్శించిన సమాచారాన్ని ఎన్నికల ప్రక్రియ మార్గదర్శకాలు, నిబంధనలతో ఇసిఐ రూపొందించిన హ్యాండ్ బుక్స్ ప్రతులు అందుబాటులో ఉంచామని చెప్పారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ క్రియాశీలంగా పని చేస్తున్నాయన్నారు. వివిధ మార్గాల ద్వారా వస్తున్న ఫిర్యాదులను సత్వరం పరిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. అవాస్తవాలకు ప్రాధాన్యమివ్వకుండా కచ్చితమైన సమాచారాన్ని ప్రచురించడం లేదా ప్రసారం చేయడం ముఖ్యమని పేర్కొన్నారు. మీడియాకు సహాయ సహకారాలు అందించేందుకు ఈ సెంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ అభిలషించారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఎన్నికల ప్రకటనలకు సంబంధించి మీడియా సర్టిఫికేషన్‌ను ఎంసిఎంసి కేంద్రంలో తప్పనిసరిగా పొందాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో విఆర్ఒ ఎం.వెంకటేశ్వర్లు, పార్లమెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి ఎం.ఝాన్సీరాణి, ఎంసిఎంసి మెంబర్లు, సిబిసి క్షేత్రస్థాయి అధికారి పి.శ్రీరామ్మూర్తి, దూరదర్శన్ రిపోర్టర్ మూర్తి, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ కె.శ్యామ్‌బాబు, డిఐపిఆర్ఒ కె.లక్ష్మీనారాయణ, ఎఒ సిహెచ్.వీరాంజనేయ ప్రసాద్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

# సిఎంపై దాడికి నిరసనగా వైసిపి ర్యాలీ

## చంద్రబాబు వ్యాఖ్యలపై ఎంపీ భరత్ ఆగ్రహం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

విజయవాడలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై జరిగిన దాడికి నిరసనగా వైసిపి నాయకులు, కార్యకర్తలు సోమవారం రాత్రి నగరంలోని మెయిన్ రోడ్డు గాంధీ విగ్రహం వద్ద నుంచి కోట గుమ్మం సెంటర్లో శివుని విగ్రహం వరకూ శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం కోటగుమ్మం సెంటర్‌లో కేటాయించారు. నల్ల రిబ్బన్లు, నల్ల కండువాలతో వైసీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. టిడిపి, జనసే, బిజెపికి వ్యతిరేకంగా నినదించారు. 'చంద్రబాబు డౌన్ డౌన్, పవన్ కల్యాణ్ డౌన్ డౌన్' అంటూ పెద్ద ఎత్తున్న నినదించారు. ఈ సందర్భంగా ఎంపీ, సిటీ వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి మార్గాని భరత్‌రామ్ మాట్లాడారు. సిఎం జగనన్నకు లభిస్తున్న ప్రజాదరణ, జాతీయ స్థాయి నేతగా ఎదగడాన్ని చూసి ఓర్వలేక కడుపు మంటతో ప్రతిపక్షాల ప్రోద్బలంతోనే ఈ దాడి జరిగిందన్నారు. చంద్రబాబు నేర ప్రవత్తి రాష్ట్ర ప్రజలందరికీ

కోటగుమ్మం సెంటర్‌లో బైఠాయించిన ఎంపీ భరత్ తదితరులు

తెలుసు అన్నారు. గతంలో మల్లెల బాబ్జీ ఉదంతం, పిల్లనిచ్చిన మామ ఎన్టీఆర్‌కు ఎలా వెన్నుపోటు పొడిచి ఆయన మరణానికి దారితీసిన పరిస్థితులు, వంగవీటి మోహనరంగా హత్యకు గల కారణాలను ఈ రాష్ట్ర ప్రజలెవరూ మరువలేదన్నారు. తన రాజకీయ ఎదుగుదలకు ఎవరు అడ్డొచ్చినా కుట్రలు, కుతంత్రాలు పన్నడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. అదే మాదిరిగా జగనన్నపై హత్యా యత్నానికి ప్రతిపక్షాలు కుట్ర పన్నాయని ఆరోపించారు. ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేసే చంద్రబాబు ఆటలు ఇక సాగవని ఎంపీ భరత్ తీవ్రంగా హెచ్చరించారు. ప్రజా సానుభూతి కోసం వైసీపీ వారే ఈ విధమైన స్కెచ్ గీశారని ప్రతిపక్షాలు అంటున్నాయని, అంతటి నీచమైన ఆలోచనలు చంద్రబాబుకు మాత్రమే వస్తాయన్నారు. లోకేష్ ను ఎయిర్ షాట్ చేయించుకుంటే సానుభూతి వస్తుందని..కొట్టించుకోవచ్చు కదా అన్నారు. ఎవరూ కావాలని పదవుల కోసం ప్రాణాలను పణంగా పెట్టరనే విషయాన్ని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ గ్రహించాలన్నారు. ఈ దాడి ఘటనపై లోతుగా విచారణ జరిపి దాడికి పాల్పడిన వారితో పాటు, అందుకు ఎవరి ప్రోద్బలం ఉందో వారిని అరెస్టు చేసి ప్రజా కోర్టులో శిక్షించాలని ఎంపీ భరత్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, పార్టీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, నందిపు శ్రీనివాస్, మహిళా విభాగం నగర అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, పార్టీ పరిశీలకుడు రావిపాటి రామచంద్రరావు, వైసిపి సీనియర్ నేతలు నక్కా శ్రీనగేష్, పోలు విజయలక్ష్మి, సంకిస భవానీ ప్రియ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులం విద్యార్థులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని వీరలంకపల్లి గ్రామంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో గోకవరం, కొత్తపల్లి పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ సునీల్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ బాలికలు అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించారు. మందులు అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మంజులా వీణావాణి హెల్త్ ఎడ్యుకేషన్ క్లాసులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పిలు రమ్య, అనూష, అపర్ణ, హాస్టల్, వైద్య సిబ్బంది మహాలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్లు పవన్, రమణ, ఎఎన్‌ఎంలు నాగలక్ష్మి, సూర్యకాంతం పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో రెండు తాటాకిళ్లు దగ్ధం

ప్రజాశక్తి - కడియం

మండలంలోని జేగురుపాడు బిసి కాలనీలో జరిగిన ఆదివారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో రెండు తాటాకిళ్లు, పశువుల చావిడి దగ్ధమైంది. దీంతో మంగళగిరి శ్రీను, వడ్డాది లక్ష్మిల కుటుంబాలు నిరాశ్రయులయ్యారు. అలాగే బుడ్డిగ గోవిందుకు చెందిన పశువుల చావిడి పూర్తిగా కాలిపోయింది. రెండు చూడి గేదెలు మృత్యువాతపడ్డాయి. ఒక ఆవు కాలిన గాయాలతో బయటపడింది. మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, సర్పంచ్ యాదల సతీష్‌చంద్రస్టాలిన్, డాక్టర్ అనసూరి పద్మలతతో కలిసి సోమవారం సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట ఆకుల సుధాకర్, నాగిరెడ్డి శివాజీ, మారిశెట్టి నాగన్న, నాగిరెడ్డి మోహన్, మద్దుకూరి గోపి, సాకా కిరణ్‌కుమార్, బళ్ల అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినిని సత్కరిస్తున్న కలెక్టర్ మాధవీలత

## విద్యార్థినిలకు కలెక్టర్ అభినందన

ప్రజాశక్తి-గోపాలపురం

ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో జిల్లాలో ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులానికి చెందిన ఎంపిసి విద్యార్థిని కొరపాటి కృష్ణవేణి, బైపిసి విద్యార్థిని కరుటూరి సౌమ్యలను కలెక్టర్ మాధవీలత అభినందించారు. కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ కలలు కనండి, వాటిని సాకారం చేసుకోండి అని భారత రత్న అబ్దుల్ కలామ్ సూచనలకు నిదర్శనమే ఈ విద్యార్థులు అన్నారు. వారికి కోచింగ్ ఇచ్చిన ఉపాధ్యాయులను కలెక్టర్ ప్రశంసించారు. నూటికి నూరుశాతం ఫలితాలు సాధించారని, 76 మందిలో 23 మందికి 900 పైగా మార్కులు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ టి.ఉమాదేవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కెఎల్.శివజ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఎం రోడ్‌షో నేపథ్యంలో పారిశుధ్య పనులు?

ప్రజాశక్తి- కడియం

కడియం మండలం మీదుగా సిఎం రోడ్‌షో జరుగుతున్న నేపథ్యంలో మండలంలో పారిశుధ్య పనులు చేపట్టారు. వేమగిరి, కడియపులంక, పొట్టిలంక జాతీయ రహదారి మీదుగా ఈ రోడ్ షో జరగనున్నట్లు సమాచారం. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు ఆయా గ్రామాల్లో రోడ్ల పక్కన చెత్తను తొలగించి శుభ్రం చేసే పనులు చేపట్టారు. సోమవారం జిల్లా పంచాయతీ అధికారి డి.రాంబాబు, రాజమహేంద్రవరం డివిజన్ పంచాయతీ అధికారి ఎం.నాగలత ఎంపిడిఒ జి.రాజ్‌మనోజ్, ఇఒపిఆర్‌డి పి.విక్టర్‌బాబు పరిశీలించారు. రోడ్డుకిరువైపులా ఉన్న చెత్తను ట్రాక్టర్ల ద్వారా జెసిబిల సాయంతో తరలిస్తున్నారు. ముఖ్యమంత్రి రోడ్‌షో పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడి కావలసి ఉంది.

# భానుడి భగభగలు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎండలు దడ పుట్టిస్తున్నాయి. ఇటీవల కాస్త తగ్గుముఖం పట్టినట్లు కనిపించినా వడగాల్పులు మళ్లీ ఠారెత్తిస్తున్నాయి. నాలుగైదు రోజుల క్రితం ద్రోణి, ఆవర్తనాల ప్రభావంతో జిల్లాలో అక్కడక్కడా మోస్తరు వర్షాలు కురుస్తాయని, ఫలితంగా ఎండలు కాస్త తగ్గుతాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. కానీ దానికి భిన్నంగా ఎండలు దడ పుట్టిస్తున్నాయి. వడగాడ్పులు తీవ్ర రూపం దాల్చుతున్నాయి. ఇవి సోమవారం నుంచి మరింత ఉధృతం కానున్నాయి. ఎండ వేడి, వడగాల్పులతో జనం అల్లాడిపోతున్నారు. నెల రోజులపాటు ఎండలు, వడగాల్పులు తప్పవని తాజాగా వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ క్రమంలో ప్రజల అప్రమత్తంగా ఉండాలంటు వైద్యులు సూచనలు చేస్తున్నారు. వడగాల్పులు వీచే అవకాశం ఉన్నట్లు ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేసింది. నేటి నుంచి వరుసగా మూడు రోజులు పలుచోట్ల 41 నుంచి 44 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి. కొన్ని ప్రాంతాల్లో 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలు

ఉన్నాయని అంచనా వేసింది. కాకినాడ జిల్లాలో 16 మండలాలు, కోనసీమ జిల్లాలో 9 మండలాలు, తూర్పుగోదావరిలో 18 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. దీంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరం అయితే తప్ప బయటకు రావొద్దని అధికారులు సూచించారు. అలాగే ఎవరికైనా బయటికి వెళ్లాలని అత్యవసరం అయితే ముఖానికి కాటన్ క్లాత్ కట్టుకుని వెళ్లాలని వైద్యులు అభిప్రాయపడుతున్నారు. కొబ్బరి నీళ్ళు, గ్లూకోజ్, ఎక్కువగా తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

## జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షునిగా శ్రీనివాస్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

తూర్పుగోదావరి జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా చామకూర శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ఈ మేరకు హుకుంపేటలోని గోదావరి రుచులు హోటల్‌లో జరిగిన సమావేశంలో 2024-2028కి నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో గౌరవ అతిథులుగా ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ కె.పద్మనాభం, ఎపి పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు మద్ది ప్రభాకర్ రావు, అడ్డూరి రమణ, జాతీయ వెయిట్ లిఫ్టింగ్ కోచ్ డీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని వారు ప్రకటించారు. అధ్యక్షులుగా చామకూర శ్రీనివాసరావుతో పాటు ప్రధాన కార్యదర్శిగా డివివి.సత్యనారాయణ, కోశాధికారిగా శివాజీరాజ్, ఉపాధ్యక్షునిగా అడ్డూరి రమణ, సంయుక్త కార్యదర్శిగా డి.పాండు రంగవిఠల్, కార్యనిర్వాహక కార్యదర్శిగా డి.వినయ్‌సాయికుమార్, ఎన్నిక య్యారు. రానున్న నాలుగేళ్లపాటు తూర్పుగోదావరి జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యవర్గానికి వీరు బాధ్యత వహిస్తారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి ముఖ్య అతిథులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు చామకూర శ్రీనివాసరావు మాట్లాడుతూ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా తనను ఎంపిక చేయడం ఒక బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. జిల్లాలో పవర్ లిఫ్టింగ్ కు సంబంధించి క్రీడాకారులను ప్రోత్సహించేలా అసోసియేషన్ ద్వారా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. పవర్ లిఫ్టింగ్ పట్ల క్రీడాకారుల్లో ముఖ్యంగా యువతలో ఆసక్తిని పెంచుతామని, అందరి సలహాలు సూచనల మేరకు అసోసియేషన్ ని మరింత బలోపేతం చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# పదవులు లేకపోయినా ప్రజల్లోనే పవన్

## జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు

ప్రజాశక్తి - పిఠాపురం

పదవులు లేకపోయినా నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి కష్ట నష్టాల్లో వెన్నుదన్నుగా పవన్ ఉన్నారని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు అన్నారు. సోమవారం కుమారపురం గ్రామంలోని గోకుల్ గ్రాండ్‌లో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో గెలుపు, ఓటములు సహజమన్నారు. పవన్ రాజకీయాల్లోకి రాకపోయి ఉంటే పవన్‌కు ఉన్న చరిష్మాకి ఆయనను కలిసే అవకాశం తమకు కూడా ఉండేది కాదన్నారు. పిఠాపురం పుణ్యభూమి అని అటువంటి నియోజకవర్గం నుంచి పవన్ పోటీ చేస్తున్నారని ఓటర్లు అందరూ అండగా నిలవాలన్నారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వ హయాంలో ఏ వర్గం ప్రజలు సంతోషంగా లేరని, వారు కష్టాలు బాధలు దగ్గరుండి చూసిన పవన్ వెనక్కి తగ్గి ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదనే ఉద్దేశంతోనే కూటమిగా జనసేనను పోటీలో నిలిపారన్నారు. పార్టీలో చిన్నపాటి లోపాలు ఉన్నప్పటికీ వాటిని సరిదిద్దుకునే ముందుకు పోతున్నామన్నారు. ప్రస్తుత ప్రభుత్వం

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న నాగబాబు

ఎన్ని జిమ్మిక్కులు చేసినా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. దేశంలోనే పిఠాపురాన్ని ఒక మోడ్రన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని, మతాలకు అతీతంగా నియోజకవర్గంలో ఉన్న శక్తి పీఠాన్ని, దర్గాలను, చర్చిలను అభివృద్ధి చేస్తామన్నారు. జగన్ ప్రభుత్వంపై జనసేన పోరాటం ఆగదని, పవన్ అడుగుజాడల్లో తాము అంత నడుస్తామన్నారు. ఈ సమావేశంలో సినీనటుడు సాగర్, జనసేన పార్టీ ఎలక్షన్ కోఆర్డినేటర్ ఎం.శ్రీనివాసు, వేములపాటి అజయ్, వి.చక్రధరరావు, వి.జగదీష్, కె.తమ్మయ్య నాయుడు, పిల్లా శివ పాల్గొన్నారు.

## టిడిపిలో 500 మంది చేరిక

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

స్థానిక 6, 31వ డివిజన్లకు చెందిన 500 మంది వైసిపి పార్టీ నుంచి సోమవారం టిడిపిలో చేరారు. ఆయా డివిజన్లకు చెందిన ముఖ్య నాయకుడు ఆవాల గాంధీతో పాటు ఆయన ఆధ్వర్యంలో సయ్యద్ అలీమ్, సుంకర చిన్న, కంది సూర్యప్రకాష్, చిన్నకోటి, పెద్ద కోటి సర్కిల్, కిశోర్, బాబి, శేఖర్, రాంబాబుతు తదితరులు పార్టీలో చేరారు. ఆదిరెడ్డి శ్రీనివాస్ వారికి కండువాలు కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. ఎన్నికల్లో టిడిపి విజయానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## మిస్టర్ నిడదవోలుగా జువ్వల

ప్రజాశక్తి - నిడదవోలు

'మిస్టర్ నిడదవోలు-2024'గా జువ్వల ప్రవీణ్ కుమార్ ఎంపికయ్యారు. అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా జైభీమ్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ క్లబ్, చర్చ్ పేట ఆధ్వర్యంలో బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహించారు. ఎక్స్ ఆర్మీ వారియర్స్ జిమ్ అధినేత బొచ్చా కృష్ణ పర్యవేక్షణలో ఈ పోటీలు నిర్వహించారు. న్యాయ నిర్ణేతగా పూర్వ మారుతి వ్యాయామశాల గురువు. త్రిమూర్తులు వ్యవహరించారు. 30మంది పాల్గొన్నారు. హోరాహోరీగా జరిగిన పోటీల్లో మిస్టర్ నిడదవోలు గా జువ్వల ప్రవీణ్ కుమార్ చాంపియన్ షిప్ ట్రోఫీని, రూ.10వేల నగదు బహుమతి పొందారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పెనుమత్స చందు చేతుల మీదుగా వీటిని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు జువ్వల రాంబాబు, ఉపాధ్యాయ సంఘం నాయకులు పి.సువర్ణరాజు, అంబేద్కరిస్ట్ కాకర్ల వెంకటేశ్వరరావు, ఆటో యూనియన్ నాయకులు పోతుల సత్యనారాయణ, ప్రసన్న కుమార్ నల్లా నాగరాజు, క్లబ్ అధ్యక్షులు తూరుగోపు నాని పాల్గొన్నారు.